RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 250 బుధవారం 09 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

### దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో

# ఐదుగురికి ఉరి



- పేలుళ్ల కేసులో దోషులుగా ఉన్న ఆ ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్ష
- ఆ శిక్షను రద్దు చేయాలని కోరుతూ దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు
- దోషుల అప్పీల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ హైకోర్టు మంగళవారం తీర్పు

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో గతంలో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పునే తెలంగాణ హైకోర్టు ఖరారు చేసింది. పేలుళ్ల కేసులో దోషులుగా ఉన్న ఆ ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను సమర్థించింది. బాంబు పేలుళ్ల కేసులో దోషులుగా తేలిన ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు 2016లో ఉరిశిక్ష విధించింది. ఆ శిక్షను రద్దు చేయాలని కోరుతూ దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు.దోషుల అప్పీల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ జరిపిన హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. దోషుల పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు తెలిపింది. కాగా దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మరణించారు. - మిగతా 2 లో

# 604 కొత్త బ్రాండ్లకు దరఖాస్తులు

2లో



- తెలంగాణ ఆబ్కారీ శాఖ 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లకూ దరఖాస్తులు వచ్చాయని వెల్లడి
- 604 బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చాయని వెల్లడి
- 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు తెలిపిన ఆబ్కారీ శాఖ

# దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష ఉంది

- బీసీ, ఎస్సీ, ఎస్టీలపై వివక్ష ఇంకా కొనసాగుతోంది
- రామమందిరం ఘటనపై కుల వివక్షపై ఆగ్రహం
- 50% మించి రిజర్వేషన్లు కల్పించాలన్న కవిత డిమాండ్

2లో



### బాబుకు ఊడిగం చేసేవాళ్లకు

# ఇదే నా హెచ్చరిక

- ఏపీలో ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి
- ఎల్లకాలం చంద్రబాబు పాలన కొనసాగదు
- తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టం



ఏపీలో ప్రభుత్వం,పోలీసులు కలిసి చేస్తున్న నేరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని.. లింగమయ్య ఘటనే అందుకు ఉదాహరణ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాపిరెడ్డిపల్లిలో టీడీపీ ఫ్యాక్షన్ రాజకీయానికి బలైన - మిగతా 2 లో

# ఇంటింటికీ 'మనమిత్ర'

2లో



- వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన
- ఇంటింటికీ వెళ్లి వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించనున్న సచివాలయ సిబ్బంది
- పౌరుల సెల్‌ఫోన్‌లో 9552300009 నంబర్‌ను మనమిత్ర పేరిట సేవ్ చేయనున్న సిబ్బంది

## ప్రధాని మోదీని కలిసిన దుబాయ్ క్రౌన్ ప్రిన్స్

2లో



- అధికారిక పర్యటన నిమిత్తం భారత్‌కు క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్
- భారతదేశం రక్షణ రంగంలో గల్ఫ్ దేశంతో కలిసి పనిచేయడానికి ఆసక్తి

## అగ్నిప్రమాదం వల్ల మార్క్ శంకర్ ఊపిరితిత్తుల్లోకి పొగ



- అరకు పర్యటనలో ఉండగా మార్క్ శంకర్‌కు గాయాలైనట్లు ఫోన్
- సుమారు 30 మంది చిన్నారులు సమ్మర్‌క్యాంపులో ఉండగా ప్రమాదం
- అగ్ని ప్రమాదం పవన్ కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలు

### అమరావతిలో సీఎం

# చంద్రబాబు సొంత ఇల్లు

- అమరావతిలో సొంతింటి నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- వెలగపూడిలోని సచివాలయం వెనక 9 రహదారి పక్కనే సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణం
- సీఎం కుటుంబానికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న వెలగపూడి గ్రామస్థులు



ప్రజారాజధాని అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సీఎం చంద్రబాబు (ఏప్రిల్ 9) శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8:51 గంటలకు సీఎం కుటుంబసభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. వెలగపూడిలోని సచివాలయం - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 09 - 04 - 2025

# మొదటిపేజీ తరువాయి

## బాబుకు ఊడిగం చేసేవాళ్లకు ఇదే నా హెచ్చరిక



కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు."పిన్నెల్లి రామకృష్ణపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేధించారు.పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులు బనాయించి తీవ్రంగా వేధించారు. నందిగం సురేష్‌పై తప్పుడు కేసులు పెట్టి 145 రోజులు జైల్లో ఉంచారు. ఇవన్నీ ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలే చంద్రబాబు మంచి అనేది నేర్చుకోవాలి. సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు దౌర్జన్యకాండకు ప్రజలే బుద్ధి చెప్తారు.

**లింగమయ్య హత్య కేసు నిందితులపై ఎందుకు కేసులు పెట్టలేదు**

బాబు మెప్పుకోసం కొందరు పోలీసులు పని చేస్తున్నారు. టోపీలపై ఉన్న సింహాలకు సెల్యూట్ చేయకుండా బాబుకు వాచ్‌మెన్‌లా పని చేస్తున్న పోలీసులకు చెబుతున్నా. ఎల్లకాలం చంద్రబాబు పాలన కొనసాగదు. తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టం. బాబుకు ఊడిగం చేసేవారికి శిక్ష తప్పదు. యూనిఫాం తీయించి చట్టం ముందు నిలబెడతాం" అని వైఎస్ జగన్ ఘాటుగానే హెచ్చరించారు.

## ప్రధాని మోదీని కలిసిన దుబాయ్ క్రౌన్ ప్రిన్స్



రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ భారత్‌కు వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలో భారత్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు.ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక నిర్ణయాలపై ఇద్దరు చర్చించుకున్నారు. అలాగే భారత్ అభివృద్ధిలో దుబాయ్ కీలక పాత్ర పోషిస్తోందని మోదీ తెలిపారు. భవిష్యత్‌లో ఇరు దేశాల మధ్య మరింత బలమైన సహకారం ఉండాలని సూచించారు.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సందర్శించే ప్రముఖుడితో విడిగా సమావేశం నిర్వహించారు మరియు తరువాత భారతదేశం రక్షణ రంగంలో గల్ఫ్ దేశంతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉందని, ఇందులో సహ-ఉత్పత్తి మరియు సహ-అభివృద్ధి ప్రాజెక్టులు కూడా ఉన్నాయని అన్నారు.దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ హెచ్‌హెచ్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌ను కలవడం ఆనందంగా ఉంది. భారతదేశం-యుఎఇ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో దుబాయ్ కీలక పాత్ర పోషించింది. ఈ ప్రత్యేక పర్యటన మన లోతైన స్నేహాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు మరింత బలమైన దానికి మార్గం సుగమం చేస్తుంది.

## 604 కొత్త బ్రాండ్లకు దరఖాస్తులు



తెలంగాణ రాష్ట్రంలో 331 స్వదేశీ, 273 విదేశీ మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు తెలంగాణ ఆబ్కారీ శాఖ తెలియజేసింది. రాష్ట్రంలో మద్యం సరఫరా చేయడానికి మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించింది.47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు, అలాగే 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు అందాయని పేర్కొంది.తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయని ఆ శాఖ తెలిపింది.మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఫిబ్రవరి 23వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసినట్లు టీజీబీసీఎల్ తెలిపింది. దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 2వ తేదీ వరకు అవకాశం ఇచ్చినట్లు వెల్లడించింది.దరఖాస్తులను పరిశీలించిన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోదముద్ర పడిన తర్వాత అనుమతి ఇస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి. హరికిరణ్ వివరించారు.

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో ఆ ఐదుగురికి ఉరి



131 మంది గాయపడ్డారు. ఐదుగురు నిందితులకు ఎన్‌ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబర్ 13న తీర్పు చెప్పింది.ఐదుగురు ముద్దాయిలు ఈ తీర్పును రద్దు చేయాలని హైకోర్టులో అప్పీలు చేశారు. ఇటీవల విచారణ పూర్తి చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ పీ శ్రీసుధతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు చెప్పింది. అయితే ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు.

# ఇంటింటికీ 'మనమిత్ర'

మొదటిపేజీ తరువాయి

దేశంలో తొలిసారిగా మనమిత్ర పేరుతో ఏపీ సర్కార్ వాట్సప్ గవర్నెన్స్?ను ప్రారంభించిన విషయం తెలిసిందే. వివిధ రకాల పౌరసేవల్ని ప్రజలకు సులభతరంగా అందించేందుకు దీనిని ప్రవేశపెట్టింది. దీంతో ధ్రువపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలికింది. దీనికోసం అధికారిక వాట్సప్ నంబర్ 95523 00009ను కేటాయించింది. ఆ అకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది.ఈ క్రమంలోనే మనమిత్ర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇంటింటికీ మనమిత్ర కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు వాట్సప్ గవర్నెన్స్‌పై సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రతి పౌరుడి ఫోన్‌లో 9552300009 నంబర్ మనమిత్ర పేరిట సచివాలయ సిబ్బంది సేవ్ చేయనున్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు సర్కార్ అప్పగించింది.మరోవైపు ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన పెంచేలా ప్రత్యేక కరపత్రం, వీడియో సందేశంను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రతి ఒక్కరూ వాట్సప్ గవర్నెన్స్ ఉపయోగించుకునేలా ఈ కార్యక్రమ రూపకల్పన చేసింది. ఇందుకోసం ఐటీ, రియల్?టైమ్ గవర్నెన్స్ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 250కి రాష్ట్ర ప్రభుత్వం పైగా సేవలందిస్తోంది. జూన్ నెలకు 500కు పైగా సేవలందించాలనే దిశగా చర్యలు చేపట్టింది. తదుపరి దశలో 1000కిపైగా సర్వీసులు కల్పించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యంగా పెట్టుకుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా వాట్సప్ గవర్నెన్స్‌ను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్? అందుబాటులోకి తెచ్చారు. మనమిత్ర ఇప్పటికే ప్రజాభిమానం చూరగొంటుందని అధికారులు తెలిపారు. చదువు రాని వారు కూడా కేవలం తమ




వాయిస్ మెసెజ్ ద్వారా కూడా పని చేసేలా ఏఐ ఆధారిత చాట్‌బాట్ కూడా ఉందని పేర్కొన్నారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట 9552300009 నంబర్?ను సేవ్ చేసుకోవాలని ప్రభుత్వం ప్రజలను కోరుతుంది.

# అమరావతిలో సీఎం చంద్రబాబు సొంత ఇల్లు

మొదటిపేజీ తరువాయి

వెనక 9 రహదారి పక్కనే సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణం జరుగనుంది.సీఎం చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. రాజధానిలో సొంతింటి నిర్మాణం కోసం చంద్రబాబు కుటుంబం రైతుల నుంచి 5 ఎకరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో శంకుస్థాపన కార్యక్రమానికి ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి.దాదీ రతన్ మోహినీ జీ మృతిపై దిగ్భ్రాంతి: బ్రహ్మ కుమారీస్ గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్‌గా సేవలందించిన రాజయోగిని దాదీ రతన్ మోహినీ జీ మృతి విచారకరమని సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 140కి పైగా దేశాల్లో భారతీయ



ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటి సమాజానికి శాంతి, మానవతా విలువల సందేశాన్ని మోహిని జీ అందించారని కొనియడారు. ఆమె మరణం భారతీయ ఆధ్యాత్మిక ప్రపంచానికి తీరని లోటని వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా కూడా తనకు ఇది ఎంతో బాధాకరమని అన్నారు. దాదీ రతన్ మోహినీ జీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అగ్నిప్రమాదం వల్ల మార్క్ శంకర్ ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది



మొదటిపేజీ తరువాయి

సింగపూర్‌లోని ఓ సమ్మర్ క్యాంప్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో తన చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్‌కు గాయాలైనట్లు పేర్కొన్నారు. తాను అరకు పర్యటనలో ఉండగా ఈ విషయం గురించి ఫోన్ వచ్చిందన్నారు. సమ్మర్ క్యాంప్‌లో అగ్ని ప్రమాదం జరిగి తన కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని పవన్ పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరడం వల్ల వైద్యులు బ్రాంకోస్కోపీ చేస్తున్నారని చెప్పారు. సుమారు 30 మంది చిన్నారులు సమ్మర్ క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగిందన్నారు. తన భార్య పిల్లలు సింగపూర్‌లోనే ఉంటున్నారని వారు ఉంటున్న చోటుకి 10 నిమిషాల దూరంలో ఈ ప్రమాదం జరిగినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు.అగ్ని ప్రమాదం చిన్నదే అనుకున్నామని కానీ తర్వాత దాని తీవ్రత తెలిసిందని పేర్కొన్నారు. తన పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరమన్నారు. మార్క్ శంకర్ పొగ పీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని అన్నారు. మరోవైపు తన కుమారుడు పక్కన కూర్చున్న చిన్నారి మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకొని అవసరమైన సహాయం చేసేందుకు చాలా మంది ముందుకొచ్చారని చెప్పారు. ఈ సమయంలో తనకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.తన కుమారుడి ఆరోగ్యంపై ఆరా తీసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి లోకేశ్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్?రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ సీఎం జగన్?, బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు సినీ ప్రముఖులు, జనసేన కార్యకర్తలకు ఆయన పేరుపేరున థ్యాంక్స్ చెప్పారు. ఈ రాత్రి 9:30 గంటల ఫ్లైట్?కు సింగపూర్ బయల్దేరనున్నట్లు పవన్ వెల్లడించారు."సమ్మర్ క్యాంప్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. పెద్దకుమారుడి పుట్టినరోజే రెండోకుమారుడికి ఇలా జరగడం బాధాకరంగా ఉంది. అవసరమైన సహాయం చేసేందుకు చాలామంది ముందుకు వచ్చారు. మార్క్‌శంకర్ ఆరోగ్యంపై ఆరా తీసిన అందరికి ధన్యవాదాలు.

# దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష ఉంది

మొదటిపేజీ తరువాయి

బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను ఆమె తీవ్రంగా ఎండగట్టారు. "ఇది ప్రజాస్వామ్య దేశమా?" అనే ప్రశ్నతో ఆమె వ్యాఖ్యలు ప్రారంభమయ్యాయి.కవిత వివరించిన దయనీయ సంఘటనలో, శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. "ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోంది" అని ఆమె వ్యాఖ్యానించారు.అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. "రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరి" అని పేర్కొన్నారు.బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. "ధర్నాలు ఎందుకు చేస్తున్నాం?" అని కొంతమంది అడుగుతున్నారని, "బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం," అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. "బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయం" అని పేర్కొన్నారు.



# రాజకీయాల్లోకి రావడంపై స్పందించిన రేణు దేశాయ్

**రాజకీయాల్లో తాను ఫిట్ కానని‌పిస్తోందన్న రేణు దేశాయ్**

**గతంలో అవకాశం వస్తే పిల్లల కోసం వదులుకున్నట్లు వెల్లడి**

**ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే తప్పకుండా చెబుతానని స్పష్టీకరణ**

రాజకీయాల్లో తాను సరిపోనని భావిస్తున్నానని నటి రేణు దేశాయ్ అన్నారు. ఒక పాడ్‌కాస్ట్‌లో రాజకీయ ప్రవేశం గురించి అడిగిన ప్రశ్నకు ఆమె బదులిస్తూ, గతంలో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం వచ్చినా పిల్లల కోసం వదులుకున్నానని తెలిపారు. రాజకీయాలు తన జీవితంలో భాగమని భావించానని, కానీ ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని ఆమె అన్నారు. తాను విధిరాతను ఎదిరించి ముందుకు సాగుతున్నానని చెప్పారు.ప్రజలకు సేవ చేయడంలో తనకు సంతోషం కలుగుతుందని, ఏ ఒక్క చిన్నారి కూడా ఆకలితో ఉండకూడదని తాను కోరుకుంటానని అన్నారు. మన దేశంలో డబ్బుకు, ఆహారానికి కొదవ లేదని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే అలవాటు ఉందని, ఒకవేళ తాను ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే తప్పకుండా ప్రకటిస్తానని, దానిని రహస్యంగా ఉంచాల్సిన అవసరం లేదని రేణూ స్పష్టం చేశారు.అకీరాను రామ్ చరణ్ సినీ పరిశ్రమకు పరిచయం చేస్తున్నారనే వార్తలపై రేణు దేశాయ్ స్పందించారు. ఆ ప్రచారంలో నిజం లేదని ఆమె కొట్టిపారేశారు. అకీరా ప్రస్తుతం 'ఓజీ' సినిమాకు పనిచేయడం లేదని కూడా స్పష్టం చేశారు. అకీరా నటన గురించి ఆలోచించిన రోజున తప్పకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్టు పెడతానని ఆమె తెలిపారు.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 09 - 04 - 2025

# పేదల వ్యతిరేక విధానాలపై గ్రామీణ హర్తాళ్

**మే 20 న నిర్వహించి కార్యక్రమం జయప్రదం చేయండి**

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు**




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 8 :** కేంద్ర ప్రభుత్వం పేదలకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న తీరుకు నిరసనగా గ్రామీణ హర్తాల్ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు.మే 20న నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్ లో తె వ్య కా సంఘం జిల్లా కమిటీ సమావేశం నర్సింహ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలనే మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇప్పటికే కార్మిక సంఘాలు అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెకు అనుసంధానం చేస్తూ గ్రామీణ హర్తాళ్ కు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది అన్నారు.. కార్మిక కోడ్స్ అమలైతె గ్రామీణ పేదలు నయా బానిసలుగా దిగజారి పోతారని అన్నారు. మార్చి 27న కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఉపాధికి రోజు వేతనాలు నిర్ణయిస్తూ రాష్ట్రాలకు ఉత్తర్వులు ఇచ్చిందని కానీ ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వేతనాలు నిర్ణయించిందని అన్నారు. చట్టప్రకారం ఆయా రాష్ట్రాల కనీస వేతనాలు కంటే తక్కువ ఉండకూడదని ఉన్న కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రంలో కనీస వేతనం రోజుకు రూ. 800 ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో అనేక వ్యవసాయక పనులకు 400 పైగ కనీస వేతనం ఉంటుంది అన్నారు. మట్టిపనులకు 500 రోజు వేతనాలు ఉన్నవి. ఉపాధిహామీలో అత్యధికం మట్టి పనులే ఉంటాయని అన్నారు. దీనికి అనుగుణంగా చూస్తే రాష్ట్రంలో ఉపాది హామీలో కనీస కూలి 600 రూపాయలుండాలని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఉపాధిని బలహీన పరిచే ప్రయత్నం చేస్తోందని, బడ్జెట్ కోతలు, వేల కోట్లు వేతన బకాయిలు, పనులు ఇవ్వకపోవటం, రెండు పూటలా హాజరు, ఆధార్ చెల్లింపులు , 40 శాతం మెటీరియల్ కు అవకాశం కల్పించడం ద్వారా కాంట్రాక్టర్లకు మేలు చేయడం లాంటి చర్యలు చట్ట విరుద్ధం తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధి హామీ చట్టానికి మోదీ ప్రభుత్వంమే పెద్ద శత్రువుగా మారిందని విమర్శించారు. గ్రామీణ ధనిక వర్గం, ఆధిపత్య కులాలు ఉపాధిహామీకి వ్యతిరేకంగా ఉన్నారరని అన్నారు. మోదీ సర్కారు అంటేనే గ్రామీణ ప్రాంతాల్లో ధనిక వర్గం, ఆధిపత్య కులాల కలయికే కాబట్టి వేతనాలు పెంచకుండా బహీనపరిచి ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలని చూస్తున్నారని. ఈ కుట్రలను తిప్పి కొట్టడానికి గ్రామీణ హర్తాళ్ లు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఇంకా ఈసమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజి శ్రీనివాస్ చారి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, కొండపురం యాదగిరి, చింతకాయల నర్సింహ, మానే సాలయ్య, కొమ్ము అంజయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, సిలువేరు ఎల్లయ్య, యాట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయం

**బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**



**నిర్మల్ రూరల్ : ఏప్రిల్08:తెలంగాణ సేన న్యూస్ :** కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయం అని బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఆమె ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల వ్యవహారాన్ని సమీక్షించడాన్ని బట్టి రేవంత్ రెడ్డి ఇక డమ్మీ సీఎం అనేది స్పష్టమైపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పగ్గాలను రాహుల్ గాంధీ తన చేతిలోకి తీసుకున్నట్టుగా అర్థమవుతోంది.కాంగ్రెస్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో మీనాక్షి నటరాజన్ ప్రభుత్వ వ్యవహారాల్లో తాను జోక్యం చేసుకోనని చెప్పారు. కానీ ఆమె మాట తప్పి ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఏకంగా సచివాలయానికి రావడం వెనక రాహుల్ గాంధీ ఆదేశాలు ఉన్నాయని తేలిపోయింది.ముఖ్యమంత్రి హైదరాబాద్ లోనే తన నివాసంలో ఉండగా మీనాక్షి నటరాజన్ ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి రివ్యూ చేయడాన్ని బట్టి సీఎం రేవంత్ రెడ్డి ఇక ఒట్టి కోరలు లేని పాము అని అర్థం చేసుకోవాలి. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ తమ విధానమంటున్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని కార్యక్రమాలను నిర్వహిస్తూ, పాదయాత్రలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు ... రాజ్యాంగ పరిరక్షణ విధానం ఓ నినాదం గానే మిగిలిపోయిందని. అది ఆచరణలో శూన్యమని మీనాక్షి నటరాజ్ నిరూపించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జులుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, గులామం నబీ ఆజాద్, వీరప్ప మొయిలీ, వయలార్ రవి వంటి నేతలు ఏనాడు ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదు.గతంలో ప్రధానిగా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న రాజీవ్ గాంధీ అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నఅంజయ్యను ఎయిరుపోర్టులో అవమానించారు. తండ్రి రాజీవ్ గాంధీ బాటలోనే కుమారుడు రాహుల్ గాంధీ నడుస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సర్కారును రాహుల్ గాంధీ రిమోట్ కంట్రోల్ ద్వారా నడిపించాలను కుంటున్నారు. డీఫ్యాక్టో సీఎం గా వ్యవహరిస్తున్నారు. ఇపుడు డమ్మీ సీఎంగా మిగిలిపోయిన రేవంత్ రెడ్డి త్వరలోనే మాజీ సీఎం గా మారతాడు అని తాజా పరిణామాలను బట్టి అర్థమవుతుంది.తెలంగాణ సకల జనులు కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ చులకన చేస్తోంది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ పాదాల వద్ద తాకట్టు పెట్టడాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.కాంగ్రెస్ గెలిస్తే మార్పు వస్తుందన్నారు. ఇదేనా మార్పు, రిమోట్ కంట్రోల్ పాలనేనా మార్పు అంటే.ఈ మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు నరేందర్, నవీన్, పద్మాకర్, సత్యం చంద్రకాంత్ , ముత్యం రెడ్డి, జమాల్, విలాస్, విజయ్,తిరుమల చారి , ముత్యం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**పిసిసి ప్రధాన కార్యదర్శి పోతునకు ప్రమోద్ కుమార్,**

**మాజీ కౌన్సిలర్ పడగల రేణుక ప్రదీప్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 8 :** ఖాళీ స్థలం ఉన్న పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అని పీసీసీ ప్రధాన కార్యదర్శి రూట్ల ప్రమోద్ కుమార్ ,మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ,అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఖాళీ స్థలం ఉండి రిజిస్ట్రేషన్ లేకపోయినా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించి, లబ్ధిదారుల ఎంపిక ,ఖాళీ స్థలం కు సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తప్పనిసరి అని, మున్సిపల్ వార్డు స్పెషల్ ఆఫీసర్ ఆన్ లైన్ చేసేటప్పుడు చెప్పడంతో ప్రజలు అయోమయం గురవుతున్నారని వాపోయారు.మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ,ఖాళీ స్థలం ఉన్న సొంత ఇల్లు నిర్మించు కోలేని దుస్థితిలో ఉన్న నిరుపేదల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం 5 లక్షల రూపాయలతో పేద ప్రజలకు ఇల్లు నిర్మాణం చేయించి ఇస్తామని ప్రకటించడంతో నిరుపేదలు కొండంత ఆశతో చూసిన వారికి నిరాశ ఎదురవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో మురికి వాడలు, దళిత కాలనీలకు సంబంధించి గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామకంఠం భూములు, ప్రభుత్వం మంజూరు చేసిన భూములలో 40 సంవత్సరాల పైబడి పెంకటి ఇందులో జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వమే నిర్మాణం చేయించింది నాటి నుంచి నేటి వరకు, మున్సిపల్ ఇంటి టాక్స్ కు సంబంధించిన కాగితాలు తప్ప ఎలాంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకపోవడంతో ,ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తామని చెప్పడంతో నిజమైన అర్హులకు రిజిస్ట్రేషన్ డక్యుమెంట్లు లేకపోవడంతో అనేకమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీఎం కు స్థానిక ఎమ్మెల్యే ప్రజలలో చెడ్డ పేరు రాకుండా నిజమైన ఖాళీ స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మాణం చేసుకోలేని వారిని ,రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకపోయినా ఇల్లు నిర్మాణం కు అనుమతించాలని ,కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ పట్టణంలో స్లమ్ ఏరియాలలో దళిత కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని, ఖాళీ స్థలం కలిగి ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు న్యాయం చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారు.

# సన్నా బియ్యం పంపిణీలో సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది -బిజెపి



**చండూరు ఏప్రిల్ 8 తెలంగాణ సేన :** సన్న బియ్యం పంపిణీలో సొమ్ము కేంద్రానిది అయితే సోకు రాష్ట్రానిధి అన్నట్లుగా ఉన్నదని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు నకరికంటి లింగస్వామి గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం చండూర్ మండలం కొండాపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనీ చేయూత,మహాలక్ష్మీ పథకాలను అమలు చేయాలనీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కానీ హామీలను చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకొని నేడు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని,ఆరు గ్యారెంటిలో ప్రధానమైన చేయూత ,మహాలక్ష్మి పథకాలను ఏడాది కాలం గడిచిపోయినా అమలు చేయలేదని తక్షణమే వాటిని అమలు చేయాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులతో దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఆ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గారిని కలిసి అందజేస్తామని అన్నారు. ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు,కేసీఆర్ ను ఓడించారు.కానీ పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారు.కాంగ్రెస్ అంటేనే స్కాములమయం. సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది.బీహార్ వెళ్లి మమ్ముల్ని గెలిపించండని రాహుల్ గాంధీ అడుగుతున్నారు.మిమ్మల్ని గెలిపిస్తే తెలంగాణలో, హిమాచల్ ప్రదేశ్లో, కర్ణాటకలో ఏం చేస్తున్నారు.లంచం ఇస్తే తప్ప రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమా అని సవాలు చేస్తున్నామన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే త్వరలోనే వీరికి కేసీఆర్ కి పట్టిన గతే పడుతుంది. యూనివర్సిటీకి వెళ్లి విద్యార్థులకు అండగా ఉంటామని రాహుల్ గాంధీ చెప్పారు.విద్యార్థులపై దాడి కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.ఎక్కడా అప్పు పుట్టడం లేదన్న రేవంత్ పైసల కోసం సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముతున్నాడు.ఇందిరమ్మ ఇచ్చింది అని చెప్పి, నిరంతరం ఇందిర జపం చేస్తూ పర్యావరణ వినాశనం చెయ్యడమే ఇందిరమ్మ రాజ్యం అన్నారు.సన్న బియ్యం విషయంలో కిలోకు ?40 ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపింది ?10 మాత్రమే కలిపి ఇస్తుందన్నారు.సన్నబియ్యం ఖర్చుభరించేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు.మోదీ ప్రభుత్వం కరోనా సమయం నుంచి ఉచితంగా 5 కిలోలు (అదనపు 1కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానిది. )ఏడాదికి ?10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది మోదీ సర్కార్.సన్న బియ్యం పథకాన్ని రేషన్ షాపుల్ల దగ్గర కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులతో ప్రారంభించడం సిగ్గు చేటన్నారు.బియ్యంలో నాణ్యత లోపించిన దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా గ్రేడింగ్ చేసి కల్తీ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నా రెవిన్యూ %d% సివిల్ సప్లై అధికారులు వారిపై చర్యలు తీసుకోక వారి నుండి కమిషన్ల కోసం కుమ్మకై దోచుకుంటున్నారన్నారు.ప్రతి రేషన్ షాప్ దగ్గర 5కిలోలు ఇచ్చే భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి ఫ్లెక్సీ పెట్టకుండా కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల ఫోటోలు పెట్టడం సిగ్గు చేటన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు శ్రీ గిరి శివ కుమార్ గౌడ్ గారు ,మండల ఉపాధ్యక్షులు శ్రీ జెట్టి యాదయ్య గారు ,శ్రీ నలపరాజు యాదగిరి గారు,గ్రామ బిజెపి నాయకులు శ్రీ శిలువేరు వెంకన్న గారు ,శ్రీ ఉప్పునూతల చంద్రయ్య గారు ,శ్రీ గడ్డం సందీప్ గారు ,శ్రీ అంజయ్య గారు ,శ్రీ ఉప్పునూతల సాయి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి పథకాలు అందించాలనేది ఉద్దేశం

**పేద ధనిక భేదాలు లేకుండా అందరూ ఒకే రకమైన ఆహారం**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 8 :** పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి, ఆర్థికంగా ముందుకు తీసుక పోవడమే, ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం పట్టణంలోని తారక రామా నగర్ పుష్పలత గృహంలో సన్నబియ్యం భోజనం చేశారు. కలెక్టర్ హనుమంతరావు ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, రెవెన్యూ అదరపు కలెక్టర్ వీరారెడ్డి లు భోజనం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో , ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా, రాష్ట్రంలో అమలు చేయడంతో పేదల గడప ల్లో సంతోషం వ్యక్తమవుతుంది అన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి పేద కుటుంబంలోని వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పేద కుటుంబం అయిన పుష్ప లత ఇంట్లో ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధి దారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం వచ్చాక ప్రతి పేద కుటుంబం సంతృప్తిగా కడుపు నిండా తింటున్నామని పుష్పా లత సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇంట్లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధి దారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి వన జాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో మద్దతు ధర

**ఎమ్మెల్యే మందుల సామేలు సామేల్**



**శాలిగౌరారం ఏప్రిల్ 8,తెలంగాణ సేన :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలో గురజాల, తుడిమిడి, చిత్తలూరు గ్రామాల్లో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. పండిన ప్రతి గింజల్లో రైతుల చెమట చుక్కలు ఉంటాయని గుర్తు చేసి, దళారుల చేతులో రైతులు మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి,ఏపిఎం ధర్నెబోయిన రాములు, ఎంపీ ఓ సుధాకర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ మండల అధ్యక్షులు బోల్లికొండ గణేష్, ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోడ అరుణ్ ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఎర్ర చైతన్య, జై భీమ్ జై బాపు సంవిధాన్ మండల కోఆర్డినేటర్ భూపతి వెంకన్న,మాజీ సర్పంచ్ లు షేక్ ఇంతియాజ్, ననుబోతు అంజయ్య,బండపల్లి కొమురయ్య,మాదగోని అంజయ్య, ఎర్ర సుధాకర్,కోక సాయి కుమార్, వెలుగు సీసీ లు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# కేజీబీవిలో అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



**దిలావర్ పూర్ : ఏప్రిల్ 8 : తెలంగాణ సేన న్యూస్ :** దిలావర్ పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాల పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం లో మంగళ వారం పిర్యాదు చేశారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు సరియైన భోజనం అందించక బియ్యాన్ని అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని అన్నారు. ప్రశ్నించిన విద్యార్థులపై వేదింపులకు పల్పడుతున్నారాని విద్య హక్కు చట్టం పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే హాస్టల్ పై జిల్లా అదికారులు విచారణ చేపట్టలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో అరుగుల రమణ, సప్పల నరసయ్య, నంద ముత్యం,రాజారెడ్డి, సలీం పాల్గోన్నారు.

**వేధింపులు చేస్తూ, బెదిరిస్తున్నారు: ఎస్ ఓ అపర్ణ**

కొందరు పని కట్టుకొని కావాలని వేధింపుల గురిచేస్తూ, ఆర్.టి.ఐ దరఖాస్తుకు కూడా స్పందించి సమాధానం ఇవ్వడం జరిగిందని, మహిళా టీచర్లను కావాలని ఇబ్బందుల గురిచేస్తున్నారని కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ అపర్ణ అన్నారు. పార్టీల రాజకీయం చేస్తూ, పేరు ప్రతిష్టాలు ఉన్న కస్తూర్బా పాఠశాలను రోడ్డుకి తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని ఆమె అన్నారు. ఇలాంటి వేధింపుల ఆపకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**మమడ : ఏప్రిల్08: తెలంగాణ సేన న్యూస్ :** మామడ మండలంలోని పరిమండల్ గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్పూర్తిని, ధైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు రంజిత్, నాయకులు బాపు రెడ్డి, మల్లేష్,గోవర్ధన్ రెడ్డి, రిత్విక్ తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలను చెల్లించాలి



**నిర్మల్ : ఏప్రిల్08:తెలంగాణ సేన న్యూస్ :** ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు మూడు నెలల నుండి చెల్లించక పోవడంతో ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . నెల నెల చెల్లించకపోతే అతి తక్కువ వేతనాలతో కాలం వెల్లదీస్తున్నటువంటి కార్మికులు, ఉద్యోగులు ఏ విధంగా కుటుంబాలను నడుపుతారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు కూడా నెలల తరబడి పెండింగ్ పెట్టడం వల్ల ఉపాది కూలీలు ఉపాధి హామీ పనికి పోవడానికి జంకుతున్నారు. ఈ విధంగా వేతనాలు చెల్లించడం ఆలస్యం చేసినట్లయితే ఉపాది పనులు బంద్ అవుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఉపాధి హామీ పనులను క్రమక్రమంగా ఎత్తివేయడంలో కుట్రలో భాగమే వేతనాలు సరైన సమయంలో చెల్లించకపోవడం .వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేని ఎడల ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈరోజు నిర్మల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి జిల్లా కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్న లు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా షి టీమ్ ,బరోసా సిబ్బంది ద్వారా విద్యార్ధులకు అవగాహన



**సారంగాపూర్ : ఏప్రిల్08:తెలంగాణ న్యూస్ :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం జామ్ లో గల లో షి టీం వారితో కలసి మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, మానవ అక్రమ రవాణా గురించి, ఈవ్ టీజింగ్, పోక్సో వంటి నేరాలపై అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఐ పెర్సిస్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఫోన్లు ఎక్కువగా వాడకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు.పాఠశాలలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. విద్యార్థుల ఉన్నత చదువులు చదివి ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.విద్యాసంస్థ పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, మీ విద్యాసంస్థ లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్, జిల్లా షి టీమ్ ఇంచార్జ్ మహిళా ఎస్ఐ పెర్సిస్ మరియు షి టీమ్ సిబ్బంది రాధిక , రజిత, భరోసా సిబ్బంది సుకన్య, ఉమా భారతి. 393 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్దిదారులతో మధ్యాహ్న భోజనం చేసిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్ రూరల్ : ఏప్రిల్08:తెలంగాణ సేన న్యూస్ :** సన్న బియ్యం పథకంతో పేదలకు చేయూత రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు రాజుల లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. సన్న బియ్యం పథకంలో పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ,మాజీ ఎంపీపీ లు సాద సుదర్శన్ ,కొరిపల్లి రామేశ్వర్ రెడ్డి ,గాండ్ల విలాస్ ,కుంట పద్మాకర్, తదితరులు ఉన్నారు.

## పిడికిళ్లు ఎత్తితే సంకెళ్లు వేస్తారా?



ఒక వైపు అధికార కాంగ్రెస్ 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' తమ 7వ గ్యారెంటీగా నిత్యం ప్రకటిస్తుండగా, మరోవైపు రాష్ట్ర రాజధాని నడిబొడ్డున వందేండ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో 'ప్రజాస్వామిక హక్కుల'పై ఆంక్షలు విధించడం తీవ్ర చర్చకు దారితీస్తున్నది. చదువుతూనే పోరాటాలకు ఊపిరులూదిన చరిత్ర ఓయూ విద్యార్థుల సొంతం. నాటి వందేమాతర ఉద్యమం నుంచి మలి తెలంగాణ ఉద్యమం దాకా ఓయూ గడ్డ ముఖ్య భూమిక పోషించింది. ఉమ్మడి ఏపీలో ఇలాంటి నిషేధాజ్ఞలు విధిస్తే మలిదశ తెలంగాణ ఉద్యమం మహోద్యమంగా రూపాంతరం చెందేదా ? ఒక్కసారి ఆలోచించండి. శాంతియుత పద్ధతుల్లో నిరసన తెలపడం ప్రజాస్వామిక హక్కు. ఈ విషయం అధికారులు, పాలకులు గుర్తెరగాలి. సమాజ ప్రగతికి వర్సిటీ విద్య ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం సమస్యల వలయంలో చిక్కుకున్న వర్సిటీలను ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతించాల్సిందే. కానీ, ఓయూలో విద్యారంగ సమస్యలపై విద్యార్థులు గొంతు ఎత్తవద్దు (నిరసనలు, నినాదాలు, ఆందోళనలు నిషేధం), ఎత్తితే కఠిన చర్యలుంటాయని ఓయూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం. ఇది సీఎం రేవంత్‌కు తెలియకుండా జరిగే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే కీలక విద్యాశాఖ ఆయన వద్దే ఉన్నది. ఓయూ ప్రాంగణంలోని కళాశాలలు, వసతిగృహాల్లో సమస్యలు బలంగా తిష్ట వేశాయి. ప్రభుత్వం గత, ప్రస్తుత బడ్జెట్‌లో సైతం వర్సిటీలకు అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం గమనార్హం. అంతేకాకుండా ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు అంశం అటకెక్కింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం ప్రతి డిపార్ట్ మెంట్‌లో నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఒక ప్రొఫెసర్ పోస్టుండాలి. కానీ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా (వీరనారీ చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం) వర్సిటీతో కలుపుకొని మొత్తం 12 వర్సిటీల్లో 70 శాతం బోధనా సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. కాంట్రాక్టు, పార్ట్‌టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేదు, అరకొర వేతనాలతో వారు కుటుంబాలను పోషించుకునే దుర్భర పరిస్థితి ఏర్పడింది. సీనియర్ ఫ్యాకల్టీ లేకపోవడంతో పరిశోధనలు ముందుకు సాగడం లేదు. మౌలిక వసతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు, బ్లేడ్లు దర్శనమిస్తున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ సమస్యల ప్రభావం చదువులపై పడుతున్నది. 'పట్టాలు పొందే సంగతేమో గానీ, సురక్షితంగా బయటపడితే చాలన్నట్టుగా' పలు హాస్టళ్లలో పరిస్థితి దాపురించింది. పరీక్షా ఫీజులు అమాంతంగా పెరిగాయి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల మంజూరులో కూడా అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ప్రైవేటు వర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను సంపూర్ణంగా అమలుచేయడం లేదు. తక్షణమే వర్సిటీలను ప్రక్షాళన చేయాలని సూచిస్తూ ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ ప్రభుత్వానికి తమ నివేదికను సైతం అందించింది. హక్కుల కోసం ఉద్యమిస్తే దివ్యాంగ విద్యార్థులను అరెస్టు చేయించడం బాధాకరం. గ్రంథాలయాల్లో సమస్యలు పేరుకుపోయాయి. పరిసరాల్లో రక్షణ కొరవడింది. పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలంటూ.. 'భారత రాజ్యాంగం'లోని ఆర్టికల్-19కు లోబడి శాంతియుత మార్గంలో పలుమార్లు విద్యార్థులు నినదించారు, నిరసన తెలిపారు. ఇదెలా 'ప్రతికూల ప్రభావం' అవుతుంది? చదువుతూ పోరాడటం తప్పా? నినదిస్తే సంకెళ్లు వేస్తారా? ఇటీవల నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)-2024 కింద కేంద్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసిన ఓవరాల్ విభాగం జాబితాలో వందేండ్ల చరిత్ర కలిగిన ఓయూ 70వ స్థానానికి దిగజారిన విషయం తెలిసిందే. సమస్యలు పరిష్కరించమని వినతులు 'వీసీకిచ్చినా.. ఆ 'మూసీకిచ్చినా ఒక్కటే' అని దివంగత కవి అలిశెట్టి ప్రభాకర్ ఓ సందర్భంలో మినీ కవిత రాశారు. ఇప్పుడు అది అబద్ధమని ప్రస్తుత వీసీ నిరూపించాల్సిన అవసరం ఉన్నది. ఓయూ ప్రాంగణంలోని కళాశాలలు, విభాగాల పరిసరాల్లో ధర్నాలు, ఆందోళనలు, నినాదాలు నిషేధమంటూ జారీచేసిన ఉత్తర్వును తక్షణమే రద్దుచేయాలి. తన ప్రమాణ స్వీకారం రోజునే 'ప్రగతి భవన్' కంచెలు తొలగించి 'ప్రజాపాలన'ను ప్రారంభించామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సీఎం రేవంత్ ఈ అంశంపై స్పందించి, ఇలాంటి అప్రజాస్వామిక చర్య పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలి. లేకుంటే న్యాయమైన హక్కుల సాధన కోసం విద్యార్థులు మహోద్యమాలకు శ్రీకారం చుట్టాల్సిన పరిస్థితి అనివార్యం అవుతుంది.

## బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..? ప్రయోజనాలు కలగాలంటే ఎంత తాగాలి..?



వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.

### మోతాదు మించకూడదు..

బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

### పొట్టలోని అసౌకర్యానికి..

కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

### శిరోజాలు, చర్మానికి..

బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది. కొన్ని దేశాలకు చెందిన వారు తరచూ బీర్ బాత్ చేస్తుంటారు. బీర్‌తో స్నానం చేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నమ్ముతారు. బీర్‌ను సేవిస్తే చర్మం పీహెచ్ విలువ సరైన స్థితిలో ఉంటుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. బీర్ వల్ల వయస్సు మీద పడడం కనబడదు. వృద్ధాప్య చాయలను బీర్ కనిపించనివ్వదు. బీర్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ముడతలను తగ్గిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా కాపాడుతాయి. ఇలా బీర్‌తో పలు ప్రయోజనాలను పొందవచ్చు. కానీ మోతాదులో సేవిస్తేనే ఈ లాభాలు ఉంటాయి.

# దక్షిణాది గొంతు నులుముతున్న డీ లిమిటేషన్



ఈస్టిండియా పాలకులు భారతదేశాన్ని నాడు తమ వలస (బానిస) దేశంగా రూపొందించుకున్నారు. అంటే పాలిచ్చే పాడి ఆవుగా తమ గాటన కట్టేసుకున్నారు. భారతీయులనే లేగదూడల గొంతు తడుపుతూ కడవల కొద్దీ పాలు పితికి తమ దేశానికి కబళించుకువెళ్లారు. నేడు దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకొని 'ఒక దేశం -ఒకే భాష -ఒకే జీఎస్టీ -ఒకే ఎన్నిక -ఒకే జాతీయ విద్యా విధానం -డీ లిమిటేషన్' అనే లింకుల గొలుసుతో నార్త్ ఇండియా పాలకులు తమ గాటన కట్టేసుకోబోతున్నారని వాపోతున్నారు దక్షిణ భారతీయులు. 'జనాభాను నియంత్రించండి! దేశాభివృద్ధికి తోడ్పడండి!' అన్న నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, కుటుంబ నియంత్రణను పాటించటమే కాదు, గణనీయ ఆర్థికాభివృద్ధినీ సాధించాయి దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ, అవిద్య, అంధ విశ్వాసాలలో కూరుకుపోయి, జనాభా నియంత్రణను పాటించని కారణంగా అత్యధిక జనాభాకు, పేదరికానికి నిలయాలయ్యాయి ఉత్తర భారత రాష్ట్రాలు. నేడు 'ఆదాయం కొద్దీ జీఎస్టీ- జనాభా కొద్దీ ఆదాయం పంపిణీ' అంటూ%ొ% 1.రూపాయి జీఎస్టీని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అందులోనుంచి సగటున 0-30 పైసలు విదిల్చుతున్నారు. అదే రూపాయినందిస్తున్న ఉత్తరాది రా ష్ట్రాలకు వారిచ్చిన రూపాయికి అదనంగా 3 రూపాయలు కలిపి, సగటున 4 రూపాయలు కట్టబెడుతున్నారు నార్తిండియా పాలకులు. నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించినందుకు, దక్షిణాది రాష్ట్రాలకు వారు విధిస్తున్న కఠి న శిక్ష అని వాపోతున్నాయి దక్షిణ భారత రాష్ట్రా లు. 2.ఒకే జాతీయ విద్యావిధానం పేరిట, హిందీ భాషా సంస్కృతులతో దక్షిణాది భాషా సంస్కృతులపై దాడి పూనుకోవటం మరో శిక్ష. 3.తమ చేతి రిమోట్ లాంటి గవర్నర్ల నియామకం ద్వారా దక్షిణ భారత రాష్ట్ర ప్రభుత్వాలను శాసించటం, ఇంకో శిక్ష. 4.రేపో, మాపో 'డీ లిమిటేషన్' అంటే, జనాభా ప్రాతిపదికన 'ఎంపీ' సీట్ల పెంపు పేరిట, అధిక జనాభా గల ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భారీగా ఎంపీ సీట్లను పెంచుకొని, తద్వారా ఎ.దక్షిణ భారత ఎంపీలతో పనిలేకుండానే అధికారాన్ని చేయటం. బీ.దక్షిణ భారత గొంతును పార్లమెంట్‌లో వినపడకుండా చేయటం. సీ.దక్షిణ భారతాన్ని అణచివేసే చట్టాలను, సంఖ్యాబలం, లేమితో వాటిని అడ్డుకోలేని బలహీన రాష్ట్రాలుగా రూపొందించి, దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకోవాలనుకోవటం అతి పెద్ద శిక్ష. ఇప్పటికే 1.కడివెడు జీఎస్టీని ఇస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు ముంతెడు విదిల్చటమే కాదు, 2.దక్షిణ భారత జల వనరులు, ఖనిజాల మీద వారి అజమాయిషీయే. 3.దక్షిణ భారత సాగర తీర భూములను ఖనిజాలను నార్తిండియా పాలకులు తెగనమ్ముకునే చట్టాలూ చేశారు. 4.ఇంకా దయనీయమేమంటే, గంపెడు ఆదాయాన్నిస్తున్న దక్షిణ భారత రైల్వే జోన్‌కు బుట్టెడు నిధులు విదిల్చి %-% బుట్టెడు ఆదాయాన్నిస్తున్న ఉత్తర భారత రైల్వే జోన్‌కు గంపెడు నిధులు కుమ్మరించటం. 5.అంతేకాదు, 'నవరత్న' హోదాను, ప్రపంచఖ్యాతిని పొంది, వేలాది ఎకరాలలో విశాఖ సాగరతీరాన విస్తరించి ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం, దానికి గనులు కేటాయించకుండా, ఉద్దేశపూర్వకంగా అప్పుల్లోకి నెట్టి, దాన్ని ఆశ్రిత కార్పొరేట్లకు కట్టబెట్టజూస్తున్న అడ్డుకోలేని, కనీసం ప్రశ్నించలేని అసహాయులను చేశారు దక్షిణ భారతీయులను. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జనాభా నియంత్రణ వల్ల ఎంపీ సీట్లు తగ్గి నార్తిండియా పాలకులను కనీసం ప్రశ్నించలేని, బలహీన స్థితిలో ఉన్నయి దక్షిణాది రాష్ట్రాలు. డీ లిమిటేషన్‌తో ఉనికినే కోల్పోయే ప్రమాదం ముంచుకొస్తుందన్న వాస్తవాన్ని గుర్తించి, దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను ముందుగానే హెచ్చరించిన దీర్ఘదర్శి తమిళనాడు సీఎం స్టాలిన్. డీలిమిటేషన్ ప్రమాదం స్టాలిన్ ఊహ కాదు, ఈపాటికే నార్తిండియా పాలకులు రూపొందించుకున్న ప్రణాళిక అది! ఇప్పుడున్న 543 ఎంపీలకు అదనంగా 300 ఎంపీలను, ఉత్తరాది హిందీ రాష్ట్రాలలోనే పెంచుకోవాలన్నది వారి ప్రణాళిక. 'దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గవు' అన్న అమిత్ షా ప్రకటనకు అర్థం పెరగవు అనే కదా! 888 ఎంపీలు కూర్చునేంత సువిశాల పార్లమెంట్ భవన నిర్మాణం, వారి ముందస్తు ప్రణాళికకు నిలువెత్తు నిదర్శనం అంటున్నారు రాజకీయ పరిశీలకులు. దక్షిణ భారతాన్ని కాంగ్రెస్ వాళ్లు రబ్బరు సుత్తితో మోదితే బీజేపీ వారు ఇనుప సుత్తితో మోదుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీలకు గల తేడా అంతే. ఇప్పటి నార్తిండియా పాలకుల ఎత్తుగడలు, ఒకప్పటి ఈస్టిండియా వారి ఎత్తుగడలను గుర్తుకుతెస్తున్నాయంటూ వాపోతున్నారు దక్షిణ భారతీయులు. ఈస్టిండియా పాలకుల ఎత్తుగడలు: 1.హిందూ, ముస్లిం రాజ్యాల మధ్య మత విద్వేష వ్యాప్తి ద్వారా, మెజారిటీ హిందూ రాజుల సమీకరణతో ముస్లిం రాజులను హతమార్చి వారి రాజ్యాలనాక్రమించారు. 2.హిందూ రాజులలో ఒకరికి మద్దతిస్తూ మరొకరిని హతమార్చుతూ అంతిమంగా హిందూ రాజ్యాలనూ దురాక్రమించారు. 3.ఆంగ్లభాష నేర్చినవారికీ ప్రభుత్వోద్యోగాలనూ - పదవులనూ కట్టబెడుతూ తమ భాషా, సంస్కృతులను విస్తరింపజేసుకున్నారు. 4.భారతదేశ ఖనిజ సంపదను తమ కార్పొరేట్లకు కట్టబెట్టుకున్నారు. 5.తమను ప్రశ్నించే పత్రికలను నిషేధించి, తాము చెప్పింది రాసే మీడియాను ప్రోత్సహించారు. ఆ ఎత్తుగడలతోనే భారతదేశాన్ని 200 ఏండ్ల పాటు తమ పాడి పశువుగా వాడుకున్నారు. నేటి నార్తిండియా పాలకులు గూడ 1.'హిందూత్వ' నినాదంతో మెజారిటీ హిందూ ఓటర్ల సమీకరణతో అధికారాన్ని దక్కించుకున్నారు. 2.'కాంగ్రెస్ ముక్త భారత్' నినాదంతో ప్రాంతీయ పార్టీలతో చేతులు కలిపి, మరో ప్రాంతీయ పార్టీని నిర్వీర్యం చేయటం ద్వారా 'ప్రాంతీయ పార్టీల ముక్త భారత్' లక్ష్యంతో దూసుకువెళ్తున్నారు. 4.హిందీ నేర్చిన వారికి ప్రవేశ పరీక్షల ద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఇస్తూ తమ భాషా సంస్కృతులను విస్తరింపజేసుకుంటున్నారు. 5.తమను నిలదీసే మీడియాను, జర్నలిస్టులను అణచివేస్తూ, తమను ఆకాశానికెత్తే మీడియాను ప్రోత్సహిస్తున్నారు. అందుకే, నాటి ఈస్టిండియా పాలకుల లాగే నేటి నార్తిండియా పాలకులు గూడ దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా చేసుకుంటారన్న భయాందోళనలో మునిగి తేలుతున్నారు దక్షిణ భారతీయులు. అందుకే కాంగ్రెస్, బీజేపీల నార్తిండియా పాలకులారా.. ఇప్పటికైనా దయచేసి మీ విధానాలను మార్చుకొని, దక్షిణ భారతీయుల భయాన్ని తొలగించండి. ముఖ్యంగా 'డీ లిమిటేషన్ ప్రక్రియను' జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రతి రాష్ట్రానికి మినిమం 20 ఎంపీలు మాగ్జిమమ్ 50 ఎంపీలుండేలా, అఖిల పక్షాల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించండి. తద్వారా, ప్రతి రాష్ట్రానికీ మేము భారతదేశ భాగస్వాములమేనన్న భరోసాను కల్పించండి. అలా జాతీయ సమైక్యతను కాపాడండి, లేకుంటే.. పాక్ పాలకుల నిరంకుశ, అణచివేత, దోపిడీ విధానాలకు విసిగి నాడు బంగ్లాదేశ్ విడిపోయింది. ఐనా సరే, పాక్ పాలకులు తమ విధానాలను మార్చుకోని కారణంగా నేడు 'బలూచిస్థాన్' విడిపోయేందుకు ఉద్యమించింది. పాక్ పరిణామాలను చూసైనా నార్తిండియా పాలకులు, తమ విధానాలను మార్చుకుంటారని, ఇటు దక్షిణ భారత, అటు ఈశాన్య రాష్ట్రాల ఉద్యమాలకు బీజాలు పడకుండా, భారత జాతీయ సమైక్యతను కాపాడుతారని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# మాదిగ బిడ్డలపై మనసులేని సర్కార్



shutterstock.com · 2334340067

ఎస్సీల సంక్షేమ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు ఏడాదిన్నర పాలనా కాలంలో ఎస్సీల సంక్షోభ రాష్ట్రంగా మార్చింది. తరతరాలుగా వెంటాడుతున్న వివక్ష, అణచివేత, అసమానత, అందుబాటులో లేని విద్య వెరసి సామాజిక, రాజకీయ, ఆర్థికరంగాల్లో ఎస్సీలు వెనుకబాటుతనానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి, సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాలుగా పోరాటాలు సాగాయి. ఉమ్మడి ఏపీలో ఎస్సీ సబ్‌ప్లాన్ అడుగు ముందుకు పడని దుస్థితి. పేరుకే బడ్జెట్‌లో కొండంత నిధుల కేటాయింపులున్నా, ఆచరణలో అవి రవ్వంతైనా ఖర్చుకాకపోయేటివి. పైగా ఆ నిధులను పక్కదారి పట్టించేవాళ్లు. ఖర్చంతా కేవలం కాగితాలపైనే. దళితులపై ప్రేమంతా మాటల్లోనే. ఇదీ%ొ% ఎస్సీలను నాటి పాలకులు వంచిస్తూ వచ్చిన తీరు! అదే ఆనవాయితీని ఇప్పుడున్న రేవంత్ సర్కార్ కొనసాగిస్తున్నది! 2023 నవంబర్‌లో ఎస్సీల గురించి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీల అభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాలపై హామీ ఇచ్చారు. పాలనలోకి వచ్చి సుమారు ఏడాదిన్నర పూర్తవుతున్నా నేటికీ ఎస్సీ అభివృద్ధి శాఖకు కనీసం మంత్రిని కూడా నియమించని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నది. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల చట్టం 2017 పూర్తిగా విస్మరించిన ముఖ్యమంత్రి ఆ శాఖలను తన దగ్గరే పెట్టుకొని ఈ ఏడాది కాలంలో ఏ ఒక్కరోజు కూడా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించలేదు. ఎస్సీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌కు ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. ఇది ప్రజా ప్రభుత్వమని గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి అటు అధికారులతో, ఇటు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సమీక్షించడం పూర్తిగా మర్చిపోయి సంక్షేమాన్ని సంక్షోభంగా మార్చివేసిందు. 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కాంగ్రెస్ ప్రభుత్వం రూ.33,127 కోట్లు కేటాయించింది. డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా రూ.23,303 కోట్లు మిగిలిపోయాయి. ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు రూ.17,056 కోట్లు కేటాయించగా, డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.6,766 కోట్లు ఖర్చుచేసింది. రూ.10,299 కోట్లు మిగిలిపోయాయి. ఆ మిగిలిన నిధుల సంగతిని మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో వెల్లడించలేదు. ఖర్చు చేయంగా మిగిలిన నిధుల సంగతేమిటని ఎస్సీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 2025-26 బడ్జెట్‌లో రూ.40,232 కోట్లు కేటాయించినట్టు గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ అసలు కేటాయించిన నిధులు రూ.26,615 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై నిజాలు దాచి దళితులను మోసం చేసింది. 2024-25 బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి కేవలం 2 కోట్లు కేటాయించి, దళిత డిక్లరేషన్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం' ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇస్తామన్న రూ.12 లక్షలు ఏ విధంగా ఇస్తారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పాలి. 2025-26 బడ్జెట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయహస్తం ఊసే లేదు! 15 నెలల నుంచి కార్పొరేషన్‌లో ఎలాంటి నిధులు లేవు. రాష్ట్రంలో అన్ని విభాగాల నుంచి ఎన్ని నిధులు ఖర్చయ్యాయి. మరి ఎందుకు ఎస్సీల నిధులు మిగతా శాఖల నిధుల కంటే ఎందుకు తక్కువనో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పథకం ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నదో తెలుస్తుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 15 నెలల నుంచి పాలనలో మా ఎస్సీ వర్గాల ప్రజలు గుర్తుకురాలేదా? తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్దేశించిన నిధులు ఇతర పథకాలకు మళ్లించకుండా రక్షణ కల్పించారు. ఏదైనా ఆర్థిక సంవత్సరంలో ఆ నిధులు పూర్తిగా ఖర్చుగాని పక్షంలో ఈ చట్టం ప్రకారం వాటిని తర్వాతి సంవత్సరానికి కచ్చితంగా బదలాయింపు చేసేలా నిబంధనలు తీసుకువచ్చారు. ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా సత్వర అభివృద్ధిని సాధించేందుకు తనదైనరీతిలో పాలన కొనసాగించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు భద్రత పొందడమే లక్ష్యంగా, గత చట్టానికి భిన్నంగా తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి (ప్రణాళిక, కేటాయింపు, ఆర్థిక వనరుల వినియోగం) చట్టం 2017ను పకడ్బందీగా రూపకల్పన చేశారు. ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరం రాష్ట్రం మొత్తం ప్రగతి పద్దు వ్యయంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు నిధులను కేటాయిస్తున్నది. నిధుల ఖర్చుకు గత చట్టంలో 10 ఏండ్ల కాల పరిమితి ఉండగా, తెలంగాణ చట్టంలో దానిని తొలగించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.1,08,754.54 కోట్లను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కేటాయించడం మరో విశేషం. అక్షరాలా లక్ష కోట్లు.. ఎస్సీల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు చేసింది! చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని దళిత కుటుంబానికి రూ.10 లక్షల సహాయం నూరు శాతం గ్రాంట్‌గా అందించింది. దీనిని లబ్ధిదారులు తిరిగి చెల్లించనవసరం లేదు. ఈ గ్రాంట్ దళితులు తమకు నచ్చిన, ఇష్టం వచ్చిన ఉపాధిని ఎంచుకొని, ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రభుత్వం అండదండగా నిలిచింది. ఈ క్రమంలో వేలాది కుటుంబాలకు దళితబంధును మంజూరు చేసింది. మరో 1.30 లక్షల మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళితబంధును రూ.12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. కానీ, గత బడ్జెట్‌లో కాని, ఈ బడ్జెట్‌లో కాని దళిత బంధుకు నిధులు కేటాయించకపోవటంతో దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దళిత బంధు పథకం కింద కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకూ 50 వేల మంది లబ్ధిదారులకు 5 వేల కోట్ల రూపాయలను అందించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి 17,700 కోట్లు కేటాయించింది. రెండవ విడత లక్షా 30 వేల మందికి దళిత బంధు పథకం అందించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం దళితబంధు పథకాన్ని అమలుచేసింది. ప్రభుత్వం ఇచ్చే లైసెన్స్‌లలో దళితులకు 15 శాతం రిజర్వేషన్లు కూడా అమలుచేసింది. ఫర్టిలైజర్ షాపుల కేటాయింపులో, హాస్పిటల్ హాస్టల్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో, మెడికల్ షాపుల కేటాయింపుల్లో రిజర్వేషన్ అమలుచేసింది. రాష్ట్రంలో కేటాయించిన 2,616 వైన్ షాపుల్లో 261 షాపులు దళితులకు కేటాయించింది. కేసీఆర్ ప్రభుత్వం రూ. 147 కోట్లు ఖర్చు చేసి ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని' నెలకొల్పింది. దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కింద రూ.20 లక్షల ఆర్థికసాయం అందించింది. దళితుల గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకూ విద్యుత్తును ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసింది. షెడూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి ప్రత్యేక ప్రగతినిధి చట్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం అమలుపరిచింది. కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్ని వర్గాలు సుభిక్షంగా వర్ధిల్లాయి. కానీ, నేడు ఆ పరిస్థితి కనుమరుగైంది.



## చైనా దురాక్రమణను భారత్ ఎన్నటికీ అంగీకరించబోదు: కేంద్రం స్పష్టీకరణ

సరిహద్దుల్లో చైనా దుందుడుకు వ్యవహారశైలిపై భారత్ మరోసారి మండిపడింది. తమ భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేసింది. కాగా, సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చల దిశగా ప్రయత్నాలు జరుగుతుంటే.. చైనా మాత్రం కవ్వింపులకు పాల్పడుతోంది. లఢఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీల ను ఏర్పాటు చేస్తోంది. ఈ విషయంపై ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చైనా కౌంటీల నిర్మాణంపై కేంద్రానికి సమాచారం ఉందా..? అంటూ అడిగారు. ఈ ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడించారు. భారత భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించడాన్ని భారత ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదన్నారు.

# జాతిపిత.. కేసీఆర్ గాక ఇంకెవ్వరు?



విశ్వ మానవాళికి శాంతి, అహింస సందేశాలను ప్రబోధించిన మహనీయులు మహాత్మా గాంధీ. ఆయన అందించిన ఆయుధాలు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, సత్యం, త్యాగం, సహకారం, నిజాయితీ, నిగ్రహం వంటి లక్షణాలు పోరాడేవారికి అవసరం అని గాంధీజీ బోధించారు. వీటన్నింటిని జాతీయోద్యమంలో ఆచరించి, ప్రయోగించి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టారు. అందుకే ఆయనను జాతిపితగా గౌరవించుకుంటున్నాం. సరిగ్గా అలాంటి పరిస్థితే తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పునరావృతమయ్యాయి. శాంతియుత సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, అహింసను మించిన అస్త్రాలు లేవని 14 ఏండ్ల సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానానికి నాయకత్వం వహించిన కేసీఆర్.. గాంధీ బాటలో నడిచి తెలంగాణ సాధించి గాంధేయవాదిగా వినుతికెక్కారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ 2001-14 వరకు నడిపించిన ప్రతి పోరాటంలో శాంతి మంత్రాన్నే జపించారు. అహింసా సందేశాలను బోధిస్తూనే ముందుకుసాగారు. అందుకే తెలంగాణ ఉద్యమ కాలంలో ఏ సంస్థపైనా, ఏ వ్యక్తిపైనైనా దాడులు జరుగలేదు. జాతి యావత్తు ఆశ్చర్యపడేలా శాంతియుత మార్గంలో నడిచి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచం ముందుంచారు. ఇదంతా కేసీఆర్ నేతృత్వంలోనే సాధ్యమైందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. భారత స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ సత్యాగ్రహ దీక్ష తర్వాత దేశ చరిత్రలో నిలిచిపోయిన గొప్ప సత్యాగ్రహ దీక్షల రూపకర్తలు తెలంగాణ ప్రజలు. హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఈ సత్యాగ్రహదీక్షలే కీలకపాత్ర పోషించాయి. 2009, నవంబర్ 29న కేసీఆర్ గాంధీజీ స్ఫూర్తితో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఇది రాష్ట్ర, దేశవ్యాప్తంగా ఎలాంటి సంచలనాలను సృష్టించిందో తెలిసిందే. చరిత్రలో కేసీఆర్ దీక్ష ఒక మైలురాయి. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణదీక్షను చేపట్టి మూడు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకి జీవం పోశారు. కేసీఆర్ స్ఫూర్తితో వేలమంది ప్రజలు స్వచ్ఛందంగా సత్యాగ్రహ దీక్షలు మొదలుపెట్టారు. ఆ దీక్షల ప్రభావంతోనే కేంద్రం అనివార్య పరిస్థితుల్లో దిగిరాక తప్పలేదు. పిడికెడు ఉప్పుతో జాతి యావత్తును కదిలించింది ఉప్పు సత్యాగ్రహం. ఆ ఘటనకు ముందు నిర్వహించబడిన దండియాత్రలా తెలంగాణ పది జిల్లాల ప్రజలు కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ట్యాంక్‌బండ్‌పై 'మిలియన్ మార్చ్'ను నిర్వహించారు. ప్రభుత్వ నిర్బంధాన్ని, పోలీసుల నిషేధాజ్ఞలను ధిక్కరించి లక్షలాది మంది ప్రజలు శాంతియుత ర్యాలీలో పాల్గొని జయప్రదం చేశారు. దీని తర్వాత సాగరహారం, సమర దీక్ష, సడక్ బంద్, వంటావార్పు వంటి వినూత్న శాంతియుత ప్రజా ఉద్యమాలు కొనసాగుతూనే వచ్చాయి. ఇక్కడ జరిగిన సకలజనుల సమ్మె జాతీయోద్యమంలో ప్రధాన ఘట్టమైన సహాయ నిరాకరణోద్యమానికి ప్రతీక అని చెప్పవచ్చు. ఇది యావత్తు మలిదశ ఉద్యమంలోనే అత్యంత ప్రధాన ఘట్టం. ఈ సమ్మెలో కోట్ల మంది ప్రజలు పాల్గొన్నా ఎక్కడా హింసాత్మక సంఘటన కూడా చోటుచేసుకోలేదు. ఇలా తెలంగాణ సాధించే వరకు కేసీఆర్ పిలుపుతో దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు ఒకటేమిటి శరపరంపరగా నిర్వహించిన ప్రతీ నిరసన గాంధేయ మార్గంలోనే సాగింది. ఫలితంగా అరువై ఏండ్ల కలను తెలంగాణ ప్రజలు సాకారం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గాంధేయ మార్గాన్ని అనుసరించిన గొప్ప పరిణతిని చూపారు ఇక్కడి ప్రజలు. రాష్ట్ర అవిర్భావం తర్వాత పాలనాపగ్గాలు చేపట్టిన కేసీఆర్ గాంధేయమార్గాన్ని వీడకుండా వారి ఆలోచనలను తు.చ తప్పకుండా అమలుచేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించారు. గంగా జెమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుతూ జాతీయ సమైక్యతకు, శాంతియుత సహజీవనానికి నాటి తెలంగాణ ప్రభుత్వం ఎనలేని కృషిచేసింది. విద్యతోనే సమాజంలోని అంతరాలను తొలగించవచ్చని, సమానత్వం సాధించవచ్చని తలచి అన్నివర్గాల విద్యాభ్యున్నతి కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు, కళాశాలలను స్థాపించి పేద పిల్లలు చదువుకోవడానికి తెలంగాణ తొలి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం 'దళితబంధు' వంటి ప్రత్యేక పథకాలను అమలుచేసింది. గ్రామాల్లో వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థిక స్వావలంబనతో పాటు, స్వయం సమృద్ధి వైపు నడిపించింది. గాం ధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ పల్లెల్లో ఆవిష్కృతమైంది. ఇలా స్వరాష్ట్రం సాకారమయ్యేవరకు, ఆ తర్వాతా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం అణువణువునా గాంధేయ మార్గాన్ని, వాదాన్ని నింపుకొని అనుసరించిన వ్యక్తి కేసీఆర్. అందుకే, ఆయననుతెలంగాణ జాతిపితగా కీర్తిస్తున్నాం.

# కాంగ్రెస్ అంటేనే విధ్వంసం..



అవును, కాంగ్రెస్ అంటేనే విధ్వంస ం, కాంగ్రెస్ అంటే వినాశనం. కాంగ్రెస్ అంటేనే దాడులు, దమనకాండ. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇదే కథ. ఆరు దశాబ్దాల హస్తం పార్టీ పాలనను పరికించి చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. నాటి ఎమర్జెన్సీ ఇందిరమ్మ రా జ్యం నుంచి నేటి నయా ఇందిరమ్మ రాజ్యం వరకు కాంగ్రెస్ పాలనలో రాజ్యం చేస్తున్న దాడులకు విద్యార్థులు, పేదలు, బడుగులు బలవుతూనే ఉన్నారు. చెప్పినట్టుగానే సీఎం రేవంత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులను తొక్కేసుకుంటూ వచ్చి సీఎం సీటును ఆక్రమించుకున్నాడు. 'ముందొచ్చిన చెవులకన్నా, వెనుకొచ్చి న కొమ్ములు వాడి' అన్నట్టు అధిష్ఠానం కూడా 'ఇక మాకు రేవంతే దిక్కు' అనడంతో ఆయన ఆగడాలకు అడ్డే లేకుండాపోయింది. కాం గ్రెస్ కోరలను రేవంత్ తగిలించుకున్నాక రాజ్యం చేసే అకృత్యాలు శ్రుతిమించిపోయా యి. కార్చిచ్చుకు వాయువు తోడైనట్టు.. వినాశకారి కాంగ్రెస్‌కు రేవంత్‌రెడ్డి తోడయ్యాడు. అందుకే ఇన్ని తతంగాలు. సీఎం రేవంత్ నియోజకవర్గమైన లగచర్ల దమనకాండను మర్చిపోకముందే, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని వేలం వేయడానికి పచ్చని అడవుల్లోకి బుల్డోజర్లను ఉసిగొల్పాడు. అవి సృష్టించిన విధ్వంసకాండతో ఆ అడవిలోని ఉన్న మూగజీవాలు కొన్ని మరణించగా మరికొన్ని ఆర్తనాదాలు పెడుతూ జనావాసాల్లోకి చేరుకున్నాయి. వర్సిటీ భూములను కాపాడుకునేందుకు విద్యార్థులు నిరసనలకు దిగితే వారిని గుంట నక్కలతో పోల్చడం మన సీఎం రేవంత్‌కే చెల్లింది. అంతేకాదు, నిరసిస్తున్న విద్యార్థుల వీపులపై లాఠీలు విరగకొడుతూ, మహిళా విద్యార్థులనే కనీస సోయి లేకుండా జుట్లు పడుతూ పోలీసులు ఈడ్చుకెళ్లడం హేయనీయం. పేదలు, వర్సిటీ భూములపై స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రేవంత్ కన్ను పడుతుందనే విషయం తెలిసిందే. అనుకున్నట్టుగానే లగచర్ల భూములపై కన్నేసిన రేవంత్ వాటిని అప్పనంగా కాజేయాలని కుటిలయత్నం చేశాడు. రాబందులా తన్నుకుపోవాలని చూశాడు. అల్లుడికి అయాచిత లబ్ధి చేకూర్చేందుకు, మన బిడ్డ అని నమ్మి ఓట్లు వేసి, అందలమెక్కించిన సొంత నియోజకవర్గం ప్రజలపైనే దాడులకు దిగారు. తన సోదరుడికి లేని పెత్తనం అప్పజెప్పి దౌర్జన్యానికి దారులు తెరిచారు. నోటి కాడి బుక్క లాక్కుంటుండటంతో చేసేదేమీ లేక తిరగబడ్డ రైతులపై కక్షగట్టి రాజ్యాన్ని ఉసిగొల్పారు. పోలీసులు, రౌడీమూకలను అర్ధరాత్రి రైతుల ఇండ్లపైకి పంపి దుశ్శాసన పర్వానికి రేవంత్‌రెడ్డి తెరతీశాడు. ఆడా, మగ తేడా లేకుండా అందరిపై లాఠీలు విరగ్గొట్టారు. దొరికిన వాళ్లను దొరికినట్టు చెరసాలలో బంధించి రాక్షసానందం పొం దాడు. రైతన్నలు తిరుగుబాటు చేస్తున్నా లెక్కచేయక మూర?ంగా ముందుకుపోయిన రేవంత్ ప్రభుత్వం మరో దారిలో భూములను కబళించాలని చూసింది. ఫార్మా క్లస్టర్‌కు బదులు ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ మసిపూసి మారేడుగాయ చేయాలని ప్రయత్నించింది. ఏ రా యి అయితే ఏమిటి పండ్లు రాలగొట్టుకోవడానికి అని గ్రహించిన అన్నదాతలు.. ఫార్మా క్లస్టర్ అయినా, ఇండస్ట్రియల్ కారిడార్ అయినా భూములు ఇచ్చేదే లేదని తెగేసి చెప్పారు. రాజ్యంపై పోరును ఉధృతం చేశారు. ఈ క్రమంలో రేవంత్ ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసింది. నేడు హెచ్‌సీయూ ఘటనలోనూ రేవంత్ ప్రభుత్వానికి అదే సీన్ రిపీటైంది. వర్సిటీ భూములను భూ బకాసురులు కబళిస్తున్నారనే విషయం తెలుసుకున్న విద్యార్థులు పొద్దనకా, పగలనకా పోరాటాలు చేశారు, నిరసనలు తెలిపారు. ఈ ఉద్యమాలు ఉధృతం కావడంతో వివాదం దేశవ్యాప్తంగా సంచలనమైంది. హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపమంటూ హైకోర్టు స్టే ఇవ్వడమే కాదు, ఏకంగా సుప్రీం కోర్టు కూడా రేవంత్ ప్రభుత్వానికి గట్టిగా మొట్టికాయలు వేసింది. లగచర్ల ఘటనలో నాడు భూమిపుత్రులు, గిరిజన బిడ్డల ఉద్యమం సఫలీకృతమైతే, హెచ్‌సీయూ వివాదంలో విద్యార్థులు విజయం సాధించారు. 'మా భూములు మాకు కావాలంటూ' అటు రైతన్నలు ఇటు విద్యార్థులు ఎగురవేసిన తిరుగుబావుటా విజయపతాకమై నింగికెగిసింది. రాజ్యం 'హస్త'గతమైందని విర్రవీగుతూ, రాచరికాన్ని మిం చి రాక్షసంగా ప్రజలపై దండెత్తిన ఏలికల గర్వమణిగింది. ప్రపంచాని కి అన్నం పెట్టే అన్నదాత, సమాజాన్ని ఉన్నత మార్గంలో నడిపించే విద్యార్థుల ఆర్తనాదాలను ఆలకించిన హైకోర్టు, సుప్రీంకోర్టులు వీరి పక్షాన నిలబడటంతో రేవంత్ ప్రభుత్వానికి లాగి చెంప మీద ఒక్కటిచ్చినట్టయ్యింది. ఆపదంటే చాలు అక్కున చేర్చుకొని, పేదల పక్షాన నిలిచే బీఆర్ఎస్ పార్టీ నాడు అన్నదాతలకు అండగా నిలిస్తే, నేడు హెచ్‌సీయూ విద్యార్థులకు భరోసా కల్పించింది. వారిపై దెబ్బ పడకుండా అడ్డుగా నిలుచున్నది. రేవంత్ సర్కారును ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టింది. పోరుగడ్డ తెలంగాణ పోరాట స్ఫూర్తిని మరోసారి చాటింది. లగచర్ల మహిళామణులు చేసిన ఉద్యమం చాకలి ఐలమ్మ పోరాటాన్ని, రాణి రుద్రమదేవి యుద్ధాన్ని యాదికి తెస్తే, హెచ్‌సీయూ విద్యార్థులు చేసిన పోరాటం మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించింది. ఇది అంతం ఏ మాత్రం కాదు, ఆరంభం మాత్రమే. ఇప్పటికే అన్యాయమై, ఆగమై రోడ్డెక్కి నిరసన తెలుపుతున్న తెలంగాణ సమా జం ఈ విజయ స్ఫూర్తితో రానున్న రోజుల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగురవేయడం ఖాయం. అతి త్వరలో విధ్వంసపు వటవృక్షాన్ని కూకటివేళ్లతో సహా కూల్చడం తథ్యం.

## వాహనాన్ని తీసుక వెళ్లండి..

# లేదంటే వేలం వేస్తాం

**సిటీ బ్యూరో ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** సికింద్రాబాద్ కు చెందిన వాహనం 2013-14లో వికారాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్‌డీపీఎస్ కేసులో పట్టుబడింది. ఈ కేసు వికారాబాద్ కోర్టులో కొట్టి వేశారు. ఈ కేసులో పట్టుబడిన వాహనాన్ని మాత్రం తీసుక వెళ్లడం లేదు. ఈ విషయంలో వికారాబాద్ కోర్టు ఇచ్చిన అదేశాల మేరకు వాహనాన్ని యజమాని బిక్షపతి గౌడ్ తీసుక వెళ్లక పోతే వేలం వేయాలని అదేశాలు ఇచ్చినట్లు వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట విజయ భాస్కర్ తెలిపారు. ఈ వాహనాన్ని పది రోజుల్లో తీసుక వెళ్లకపోతే కోర్టు ఆదేశాల మేరకు వేలం వేస్తామని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# ఆర్భాటం లేని కవి.. వీకే శుక్లా



ఈ ఏటి జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత

'కళకైనా, కవితకైనా పెద్ద ఆర్భాటమూ, ఆడంబరమూ ప్రదర్శనా అవసరం లేదు. ప్రచారమూ అవసరం లేదు. నిజానికి అద్దమూ అవే, కాంతీ అవే, బింబమూ అవే, ప్రతిబింబమూ అవే' సరిగ్గా ఈ మాటలకు అర్థం చెప్తూ ఆ భావాలను ప్రతిబింబిస్తూ వీకే శుక్లా రచనలు సాగుతాయి. అది కవిత్వమైనా, కథ అయినా, నవల అయినా అదే సింప్లిసిటీ, అదే సున్నితత్వం, అదే సరళత్వం. ఈ ఏటి జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికైన వీకే శుక్లా రచనలు సీదా సాదా రూపంలోనూ, గాఢమైన అనుభూతులతోనూ సాగుతూ తమదైన ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ఆయన రచనాశైలి వినూత్నంగానూ, సులభంగానూ ఉండి ఇట్లా అయితే మనమూ రాయొచ్చు అనిపిస్తుంది. కానీ, ఆ రచనల్లో అంతర్లీనంగా సాగే తాత్త్వికత అంత సులభంగా పట్టుబడేది కాదు. వినోద్‌కుమార్ శుక్లా ప్రసిద్ధ హిందీ కవి, నవలాకారుడు. అంతేకాదు, ఆయన చిన్న కథలూ రాశారు. మ్యాజిక్ రియలిజంకు సమీపంలో ఉండే ఆయన ప్రత్యేకమైన సృజనాత్మక శైలి దేశవ్యాప్తంగా విశేష ప్రశంసలను పొందింది. 1937, జనవరి 1న ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్‌లో జన్మించిన శుక్లాది సామాన్యమైన జీవితం. తాను ఎదుగుతూ, చదువుతూ రాస్తూ తనతోపాటు తన ఆలోచనా లోతులను తాత్త్విక దృక్పథాలను సంలీనం చేసి హిందీ సాహిత్యంలో విశేషమైన కృషిచేశారు. ఆయన రచనలు ఆధునిక హిందీ సాహిత్యంలో ఒక కొత్త దృక్కోణాన్ని పరిచయం చేశాయి. ఆయన తొలి కవితా సంకలనం 'లగ్భగ్ జైహింద్' 1971లో ప్రచురితమైంది. ఇది మనిషి సాధారణ జీవిత సౌందర్యాన్ని కష్టాలను ప్రతిబింబిస్తుంది. ఆయన రాసిన ప్రసిద్ధ నవలల్లో నౌకర్ కీ కమీజ్‌ను సుప్రసిద్ధ దర్శకుడు మణికౌల్ సినిమాగా రూపొందించాడు. మరొక అద్భుతమైన రచన దీవార్ మే ఏక్ ఖిడ్కీ రహతీ థీ (గోడలో ఒక కిటికీ ఉండేది) 1999లో సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నది. ఛత్తీస్‌గఢ్ నుంచి జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన మొదటి రచయితగా నిలిచారు. శుక్లా రచనా శైలి విలక్షణమైంది. అందులో లక్షణాలు ఉండి, సాధారణ క్షణాలను విశ్వసత్యాలుగా మారుస్తాయి. ఆయన రచనలు మనిషి వ్యక్తిత్వాన్ని, చుట్టూ ఉండే మనుషులను పాత్రలుగా చేసుకొని జీవన తాత్త్విక అంశాలను ఆవిష్కరిస్తాయి. ఆ రచనలు పాఠకులను లోతుగా ఆకట్టుకుంటాయి. ఆయన కవితలు, కథలు సాధారణ మనిషి జీవితంలో ని సూక్ష్మతలను సులభమైన భాషలో ఆవిష్కరిస్తాయి. వీకే శుక్లా రచనలు సాధారణ మనుషుల భావాలను, వారి దైనందిన జీవితాన్ని, సమాజంలోని సంక్లిష్టతలను అందంగా వ్యక్తపరుస్తాయి.



బజార్‌లో ఒక వీధి
బజార్‌లోని ఒక దారిలో
బిజీగా వున్న కొనుగోలుదారు,
చేతిలో రెండు సంచులు పట్టుకున్నాడు
ఒకటి చినిగినది, మురికితో నిండింది
ఒకటి ఖాళీ,
మరొకటి నిండి ఉంది.
సంచిలో బంగాళా దుంపలు,
ఆకు కూరలు,
గరం మసాలా పాకెట్, మిరపకాయలు
ఎరుపు, పచ్చల రంగుల కాంతులతో
తాజా తాజాగా వున్నాయి.
నేనో పది రూపాయల నోటుగా మారి,
ఆ సంచిలో సేదదీరితే
ఎంత బాగుండేది.
అని ఎంతగానో అనుకున్నాను,
కానీ నేనూ
నా సొంత సంచిలోనే చిక్కుకుపోయాను.
హిందీ మూలం: వినోద్ కుమార్ శుక్లా
ఇంగ్లీష్: డేనియల్ వేయిబోర్ట్‌తో కలిసి కవి
స్వేచ్ఛానువాదం: వారాల ఆనంద్

వినోద్‌కుమార్ శుక్లాను సమకాలీన హిందీ సాహిత్యాన్ని 'సింహిక' అని పిలుస్తారు. స్వభావంలో నిశ్శబ్దంగా, ప్రవర్తనలో మృదువుగానూ అస్పష్టంగానూ ఉండి, పాఠకుల్లో చాలామందికి అంతుపట్టని చిక్కు ప్రశ్నగా మిగిలిపోతాడు. ఒంటరితనాన్ని ఇష్టపడే శుక్లా తన రచనా ప్రేరణ కోసం చిన్న పట్టణాల బజార్లు, వాటి పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ, వర్షం నీటిని తప్పించుకుంటూ, రైల్వేస్టేషన్‌లో లేదా బస్‌స్టాప్ వద్ద నిరీక్షిస్తూ జీవితాన్ని పరిశీలిస్తాడు, ఆలోచన చేస్తాడు. ఆయన అనేక ప్రశ్నలు సంధిస్తాడు సమయానికి ధ్వని ఏమిటి? ప్రేమకు వాసన ఎలా ఉంటుంది? ఇట్లా అనేక ప్రశ్నలను సంధిస్తూ తన రచనల్లో పొందుపరుస్తాడు. అంతేకాదు కొత్త వ్యాకరణాన్ని ఆవిష్కరిస్తాడు.

తనకు అవార్డు వచ్చిన తర్వాత


శుక్లా స్పందిస్తూ 'నేను జీవితంలో ఎంతో చూశాను, ఎంతో విన్నాను, ఎంతో అనుభవించాను కానీ, కేవలం కొంచమే రాయగలిగాను. నేను ఎంతో రాయాల్సి ఉందని, ఇంకా చాలా మిగిలి ఉందని అనిపిస్తోంది' అన్నారు. నేనున్నంత కాలం, మిగిలిన రచనలను పూర్తిచేయాలని ఆశిస్తున్నాను, కానీ, నా పని పూర్తిచేయగలిగే అవకాశం తక్కువ. ఈ కారణంగా, నేను ఒక పెద్ద సందిగ్ధంలో పడిపోయాను. నా జీవితాన్ని నా రచనల ద్వారా కొనసాగించాలనుకుంటున్నాను. కానీ, నా జీవితం త్వరితంగా ముగింపు వైపుకు చేరుకుంటున్నది. నేనే ఆ వేగంతో రాయలేను, అందువల్ల కొంతవరకు విచారంగా కూడా ఉంది' అని ఆయన అన్నారు. 'ఈ అవార్డు నాకు చాలా తియ్యనిది అని కూడా నేను చెప్పలేను, ఎందుకంటే నాకు మధుమేహం ఉంది' అని ఆయన చమత్కరించారు.

# మోకరిల్లిన మోదీ



అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భారత ప్రధాని మోదీ సన్నిహితంగా ఉన్నారని భావిస్తున్న వేళ భారత్‌పై అమెరికా 27 శాతం వాణిజ్య సుంకాలను విధించడం ఆశ్చర్యానికి గురిచేసింది. తొలుత ఈ సుంకాన్ని 26 శాతంగా నిర్ణయించినప్పటికీ వైట్‌హౌస్ దాన్ని27 శాతానికి పెంచింది. మోదీ ప్రభుత్వం మాత్రం ఈ సుంకం 10-15 శాతంగా ఉంటుందని భావించింది. కానీ, ఇప్పుడు ఏకంగా 27 శాతానికి పెంచడం రుచించడం లేదు. రెండు ప్రధాన వాణిజ్య భాగస్వాములైన మెక్సికో, కెనడాపై విధించిన 25 శాతం సుంకాలను ఇది మించిపోవడం గమనార్హం. జపాన్, మలేసియాపై 24 శాతం సుంకం విధించ గా భారత్‌పై ఇంకా ఎక్కువ విధించడం విశేషం. చైనాపై అమెరికా 54 శాతం భారీ సుంకాలను విధించినప్పటికీ ఇది భారత్‌కు ఏ మాత్రం ఉపశమనాన్ని కలిగించదు. ఎందుకంటే, చైనా సమర్థవంతమైన ఉత్పాదకత కలిగిన ఆర్థిక శక్తిగా ఉన్నది. ఇక, వియత్నాంపై 46 శాతం, బంగ్లాపై 37 శాతం, థాయిలాండ్‌పై 36 శాతం సుంకాలను అమెరికా విధించింది. ఎందుకంటే ఈ దేశాల్లో కార్మిక శక్తి చాలా చౌకగా దొరుకుతుంది. మోదీ ప్రభుత్వం అమెరికాను మిత్రదేశంగా భావిస్తున్నప్పటికీ, ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై భారీ వాణిజ్య సుంకాలను విధించింది. దారుణమైన విషయం ఏమంటే.. భారత్‌ను ఘోరంగా విమర్శించే అమెరికా వాణిజ్యశాఖ నివేదికను ట్రంప్ మీడియాతో పంచుకోవడం. ఈ నివేదిక 2014 తర్వాత భారతదేశం రక్షణాత్మక వాణిజ్య విధానాలను అవలంబించిందని విమర్శించింది. దీని ఫలితంగా, భారత్ నుంచి అమెరికాకు ఎగుమ తయ్యే బంగారు ఆభరణాలు, కార్పెట్లు, పాలు, బియ్యం, ఇతర వస్తువు లు అధిక సుంకాలకు గురికావాల్సి వస్తున్నది. అమెరికాలో భారీ ఎన్నారై మార్కెట్ కారణంగా ఇవి సుంకాల తీవ్రతను ఎదుర్కొంటున్నాయి. అయి తే, మోదీ ప్రభుత్వం దీన్ని తేలికగా తీసుకున్నది. దీనిపై అధికారికంగా స్పందించడానికి సాహసించలేదు. ట్రంప్‌కు దగ్గరగా ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఐరోపా కమిషన్ అధ్యక్షుడు, ఆస్ట్రేలియా ప్రధాని సహా అనేక మంది ప్రపంచ నాయకులు అమెరికా నిర్ణయంపై తీవ్రంగా స్పందించారు. ఈ నిర్ణయం అమెరికాకు ప్రయోజనం చేకూర్చదన్నారు. కానీ, మోదీ ప్రభుత్వం మాత్రం ఆ పాటి ధైర్యం చేయలేకపోయింది. కనీసం అధికారికంగా స్పందించేందుకు అవసరమైన ధైర్యాన్ని కూడగట్టుకోలేకపోయింది. మోదీ ఈ అంశంపై మౌనం పాటించడమే కాకుండా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌ను కూడా నోరెత్తకుండా చేశారు. వాణిజ్య మంత్రిత్వ శాఖ మాత్రం దీన్ని పరిశీలిస్తామని ఒక సాధారణ ప్రకటన మాత్రమే ఇచ్చింది. అమెరికా వాణిజ్య సుంకాలను పెంచుతుంటే, అదే సమయంలో భారత ప్రభుత్వం మాత్రం అమెరికాకు పలురకాల రాయితీలిస్తూ ట్రంప్ ఎదుట మోకరిల్లుతున్నది. అధిక ధరల బైక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు, బోర్బన్ వంటివాటిపై భారత ప్రభుత్వం సుంకాలను తగ్గించింది. అమెరికన్ టెక్ కంపెనీలకు హాని కలిగించే డిజిటల్ సేవల పన్నును కూడా రద్దుచేసింది. ఇందుకు సంబంధించిన సంకేతాలు ఇప్పటికే కేంద్ర బడ్జెట్‌లో కనిపించాయి. ఫిబ్రవరి 1న సమర్పించిన బడ్జెట్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఈ రాయితీలను ప్రధాన బడ్జెట్‌లో కాకుండా అనుబంధాల్లో దాచిపెట్టారు. దీనిద్వారా, మోటార్ సైకిళ్లపై 50 శాతం, ఎలక్ట్రిక్ వాహనాలపై 85 శాతం దిగుమతి సుంకాలను తగ్గించారు. ఈ నిర్ణయాలు అమెరికా కంపెనీలకు లాభదాయకంగా ఉంటాయి. ఉదాహరణకు, మోటార్ సైకిళ్లపై సుంకం తగ్గించడం హార్లే డేవిడ్సన్‌కు ఉపయోగపడుతుండగా, ఎలక్ట్రిక్ వాహనాలపై తగ్గింపు టెస్లా కంపెనీ అధినేత ఎలాన్ మస్క్‌కు లాభదాయకంగా మారనున్నది. అయితే, భారతదేశపు స్థానిక కంపెనీలైన మహీంద్రా, టాటా, మారుతీ కంపెనీలను ఇది తీవ్రం గా దెబ్బతీయనున్నది. నిజానికి అమెరికా విధించిన వాణిజ్య సుంకాలు కథలో ఒక భాగమే. అసలైన పెద్ద కథ భారత ప్రభుత్వం అమెరికాకు మరింత రాయితీలు ఇచ్చిన విషయంలో ఉన్నది. వాణిజ్య సుంకాలు పెరగడం, భారత ప్రభు త్వం ఇచ్చే రాయితీలతో కలిపి పరిశీలిస్తే, భారత్ లాభపడుతున్నదా? లేక, నష్టపోతున్నదా? అన్న ప్రశ్న ఉదయిస్తుంది. మోదీ మద్దతుదారులు దీన్ని మరోవిధంగా ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. వారు దీన్ని భారత్-అమెరికా సంబంధాలను మలుపు తిప్పే పరిణామంగా చిత్రీకరిస్తున్నారు. అయితే, భారత వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికాకు మరిన్ని సడలింపులివ్వాలని ప్రతిపాదనలున్నాయి. భారత వ్యవసాయరంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలురకాలుగా సాయం చేస్తున్నాయి. దీనిలో రుణాలపై రాయితీలు, రుణమాఫీ, పంటబీమా, ఎరువులు, ఇం ధనం, విద్యుత్తు, విత్తనాల రాయితీలు వంటివి ఉన్నాయి. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి భారత్ అంగీకరించినట్టయితే, భారత రైతులు తీవ్రమైన ప్రభావాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం భయానకంగా మారుతున్నది. 37 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులును కలిగి ఉన్న భారత్ తన ప్రయోజనాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నది. కానీ, మోదీ ప్రభుత్వం అమెరికాతో సంబంధాలను బలోపేతం చేయడానికి అతి త్వరగా అడుగులు వేస్తున్నది. ఏప్రిల్ 2న అమెరికా విధించిన పరస్పర వాణిజ్య సుంకాల నిర్ణయానికి ముందే, మోదీ ప్రభుత్వం అమెరికాతో చర్చలు ప్రారంభించింది. ప్రస్తుతం, భారత్, అమెరికా మధ్య బహుముఖ వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నా యి. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ త్వరలోనే దీనిపై సంతకం చేసే అవకాశం ఉన్నది. 2030 నాటికి భారత్-అమెరికా వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచే ప్రణాళిక అమెరికాకు ఎక్కువ ప్రయోజనకారిగా మారనున్నది. భారత్ ఇంధన వ్యయాలను అధికంగా చెల్లించాల్సి వస్తుంది. అలాగే వ్యవసాయం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉన్నది. మొదటిసారి, విదేశాంగ విధానాలను ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా మార్చే ప్రయ త్నం జరుగుతున్నది. జనసంఘ్ అమెరికాకు మద్దతుగా ఉన్న రాజకీయం చేపట్టింది. 1977-79 జనతా ప్రభుత్వం కాలంలో అమెరికాతో సంబంధాలను పెంచే ఉద్దేశంతో వాజపేయి 'నిజమైన అలీన విధానం' అనే సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారు. 1980 ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భవించినప్పటి నుంచీ అమెరికాకు అనుకూలంగా ఉన్న విధానాన్ని కొనసాగించింది. 2003లో ఇరాక్ యుద్ధంలో అమెరికాకు మద్దతుగా భారత్ చేరేలా వాజపేయి ప్రభుత్వం ప్రమాదకర చర్యలు తీసుకున్నది. అప్పటి ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీ వాషింగ్టన్‌లో పర్యటించి ఇరాక్‌తో యుద్ధంలో అవసరమైన మిలిటరీ సాయం అందిస్తామని అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌కు హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి మోదీ ఎప్పుడూ అమెరికాకు దగ్గరగా ఉండాలనే లక్ష్యాన్ని ఎంచుకున్నారు. ఈ విషయంలో ఎన్నడూ దాపరికం వహించలేదు. ఇప్పుడు, అమెరికా విధించిన వాణిజ్య సుంకాలపై మోదీ ప్రభుత్వం మౌనం పాటించడం ఆ దిశగా జరిగిన మరో అడుగుగా కనిపిస్తున్నది.

# రేపు ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష.. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుకు డిమాండ్



అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొళ్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటుపై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొళ్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## పసిడి పరుగుకు బ్రేక్..! తులం ధర రూ.1,550 తగ్గింది.. వెండి అదే దారిలో..!



పసిడి ధరలు కొనుగోలుదారులకు భారీ ఊరటనిచ్చాయి. భారీ అమ్మకాలు, ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ లేమి నేపథ్యంలో బంగారం ధరలు సోమవారం భారీగా తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో పుత్తడి ధర రూ.1550 తగ్గి.. తులం ధర రూ.91,450కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. గత శుక్రవారం 99.9 ప్యూరిటీ గోల్డ్ తులానికి రూ.93వేలు పలికింది. ఇక 99.5 ప్యూరిటీ గోల్డ్ సైతం సోమవారం రూ.1550 తగ్గి రూ.91వేలకు చేరుకుంది. వరుసగా ఐదోరోజు వెండి ధర తగ్గింది. రూ.3వేలు తగ్గి.. కిలో రూ.92,500కి చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సెగ్మెంట్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ స్టాక్ మార్కెట్‌తో పాటు ఇతర రంగాల్లో భయాందోళనల మధ్య ధరలు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రస్తుతం బంగారం, వెండిపై ఒత్తిడి కొనసాగుతుందన్నారు. గత ఐదు సెషన్లలో కిలో వెండి ధర రూ.10,500 తగ్గిందన్నారు.ఇక ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 10.16 డాలర్లు తగ్గి 3,027.20 డాలర్లకు చేరింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ సెగ్మెంట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ.. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల మధ్య అమెరికా ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని పెట్టుబడిదారులు ఆసక్తిగా చూస్తున్నారన్నారు. రాబోయే యూఎస్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (%జూ×%) డేటా వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇది ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ దశ, దిశను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. ఈ వారంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీ మీటింగ్‌ని సైతం ఇన్వెస్టర్లు నిశితంగా పరిశీలిస్తారన్నారు. అయితే, సోమవారం ఆసియా మార్కెట్‌లో స్పాట్ వెండి ధరలు 1.65 శాతం పెరిగి ఔన్సుకు 30.04 డాలర్లకు చేరాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ప్రకటన, చైనా ప్రతీకార సుంకాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని కోటక్ సెక్యూరిటీస్ పేర్కొంది.

## సామాన్యులకు షాక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంపు



సామాన్యులకు చమురు కంపెనీలు షాక్ ఇచ్చాయి. ఓ వైపు ధరల పెరుగుదలతో ఇబ్బందిపడుతున్న జనం నెత్తిన మరోసారి భారం మోపాయి. గృహ వినియోగ సిలిండర్ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఒకేసారి రూ.50 ధరను పెంచాయి. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సోమవారం ఎల్‌పీజీ ధరలను రూ.50 పెంచుతున్నట్లు ప్రకటించారు. ఉజ్వల, సాధారణ కేటగిరీ వినియోగదారులకు గ్యాస్ ధరను పెంచినట్లు మంత్రి ప్రకటించారు. దాంతో 14.2 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.803 నుంచి రూ.853కి పెరగనున్నది. ఇక ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు 14.2 కేజీల సిలిండర్ ధర రూ.503 నుంచి రూ.553కి చేరనున్నది. పెరిగిన సిలిండర్ ధరలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. ఇదిలా ఉండగా.. కేంద్రం లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ధరల్లో ఎలాంటి మార్పులు ఉండవని పేర్కొంది. ఎక్సైజ్ డ్యూటీ పెరుగుదలతో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల్లో.. పెరుగుదల ఉండదని చమురు మార్కెటింగ్ కంపెనీలు సమాచారం ఇచ్చినట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలను ప్రకటించిన నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో వాణిజ్య యుద్ధం భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పతనమ్యాయి. ఈ క్రమంలో కేంద్రం సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన నేపథ్యంలో అదనపు భారాన్ని కంపెనీలు సర్దుబాటు చేసుకుంటాయని భావిస్తున్నారు.

## కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు.. 2020 తర్వాత తొలిసారి భారీగా పతనమైన నిఫ్టీ



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం కుప్పకూలాయి. ప్రపంచ మార్కెట్‌లో ప్రతికూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయి. ట్రంప్ ప్రతీకార సుంకాలపై చైనా సైతం పన్నులు ప్రకటించింది. ప్రపంచ వాణిజ్య యుద్ధం తప్పదనే సంకేతాల మధ్య భయాందోళనలు పెరిగాయి. దానికి తోడు అమెరికాలో మాంద్యం భయాలు ఎక్కువయ్యాయి. దాంతో పెట్టుబడిదారుల సెంటిమెంట్ దెబ్బతిన్నది. ఫలితంగా మార్కెట్‌లో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్ మూడుశాతానికిపైగా నష్టపోయింది. సెన్సెక్స్. నిఫ్టీ దాదాపు పదినెలల కనిష్ఠానికి చేరాయి. నిఫ్టీలో లిస్టయిన కంపెనీల విలువ రూ.20లక్షల కోట్ల వరకు పతనమైంది. క్రితం సెషన్ (శుక్రవారం ముగింపు 75,364.69) తో పోలిస్తే సెన్సెక్స్ 71,449.94 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ దాదాపు 4వేల పాయింట్ల దాకా పతనమైంది. కేవలం పది సెకన్లలోనే మార్కెట్‌లో రూ.18లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైంది. ఇంట్రాడేలో 73,403.99 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 71,425.01 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 2,226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇదే బాటలో కొనసాగింది. ప్రారంభంలోనే వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. చివరకు 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు పది నెలల తర్వాత కనిష్ఠానికి చేరుకున్నాయి. ముఖ్యంగా నిఫ్టీ 2020 మార్చి తర్వాత భారీగా పతనమైంది. మార్కెట్‌లో దాదాపు 559 షేర్లు పురోగమించగా, 3,372 షేర్లు కుప్పకూలాయి. నిఫ్టీ అత్యధికంగా ట్రెంట్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందాల్కో ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్ లాభపడింది. ఇక మార్కెట్‌లో మెటల్ ఇండెక్స్ 6.7 శాతం, రియల్టీ ఇండెక్స్ 5.6 శాతం, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, ఎనర్జీ, ఐటీ 2.5 నుంచి 4 శాతం తగ్గడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 3.4 శాతం నుంచి 4 శాతం చొప్పున తగ్గాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగాయి. 2008 తర్వాత ఆసియా మార్కెట్లు భారీగా నష్టపోయాయి. మాంద్యం భయాలు మెటల్ కంపెనీల షేర్లు భారీగా నష్టాలను చవిచూశాయి.

## ఈ చెట్లకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్.. కాసులు కురిపించే వ్యాపారం



పోప్లర్ చెట్ల నుండి భారీ మొత్తంలో ఆదాయం పొందవచ్చు. పోప్లర్ చెట్ల కలప క్వింటాలుకు రూ.700-800 ధరకు అమ్ముడవుతోంది. ఈ చెట్టు దుంగ సులభంగా రూ.2000 వరకు అమ్ముడవుతోంది. ఒక హెక్టారులో 250 చెట్లను నాటవచ్చు. నేల నుండి.. భారతదేశం వ్యవసాయ దేశంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి జనాభాలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఇప్పుడు చదువుకున్న వారు కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. నేడు రైతులు వ్యవసాయం ద్వారా లక్షల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. దేశంలో ఇలాంటి పంటలు చాలా ఉన్నాయి. దీనివల్ల రైతుల ఆదాయం లక్షలు, కోట్ల రూపాయల్లో ఉంటుంది. అదేవిధంగా ఈ రోజు మనం పోప్లర్ చెట్ల పెంపకం గురించి తెలుసుకుందాం. ఈ చెట్లకు మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ వేగంగా పెరుగుతోంది. పోప్లర్ చెట్ల నుండి చాలా డబ్బు సంపాదించవచ్చు. పోప్లర్ చెట్లను భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో కూడా పెంచుతారు. పోప్లర్ చెట్లను ఆసియా, ఉత్తర అమెరికా, యూరప్, ఆఫ్రికా దేశాలలో పెంచుతారు. ఈ చెట్టును కాగితం, తేలికపాటి ప్లైవుడ్, చాప్ స్టిక్స్, పెట్టెలు, అగ్గిపుల్లలు మొదలైన వాటిని తయారు చేయడానికి ఉపయోగిస్తారు.

### ఈ ఉష్ణోగ్రతలో చెట్లు పెరుగుతాయి:

పోప్లర్ సాగుకు 5 డిగ్రీల సెల్సియస్ నుండి 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అవసరం. ఇది సూర్యకాంతిలో సరిగ్గా పెరుగుతుంది. మీరు ఈ చెట్ల మధ్య చెరకు, పసుపు, బంగాళాదుంపలు, కొత్తిమీర, టమోటాలు మొదలైన వాటిని కూడా పండించవచ్చు. వీటి నుండి కూడా మీరు మంచి డబ్బు సంపాదించవచ్చు. అయితే భారీ హిమపాతం ఉన్న ప్రదేశాలలో పోప్లర్ చెట్లను పెంచలేము. దాని సాగు కోసం పొలంలోని నేల 6 నుండి 8.5 %జూఀ% మధ్య ఉండాలి. మీరు పోప్లర్ చెట్లను నాటితే, ఒక చెట్టు నుండి మరొక చెట్టు మధ్య దూరం 12 నుండి 15 అడుగులు ఉండాలి.

### ప్రసిద్ధ చెట్టు నుండి సంపాదన:

పోప్లర్ చెట్ల నుండి భారీ మొత్తంలో ఆదాయం పొందవచ్చు. పోప్లర్ చెట్ల కలప క్వింటాలుకు రూ.700-800 ధరకు అమ్ముడవుతోంది. ఈ చెట్టు దుంగ సులభంగా రూ.2000 వరకు అమ్ముడవుతోంది. ఒక హెక్టారులో 250 చెట్లను నాటవచ్చు. నేల నుండి ఒక చెట్టు ఎత్తు దాదాపు 80 అడుగులు. అక్టోబర్‌లో పోప్లర్ చెట్లను నాటడం ద్వారా 7-8 లక్షల రూపాయలు సులభంగా సంపాదించవచ్చు. ఈ రోజుల్లో ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ జిల్లా రైతులు పోప్లర్ చెట్టును ఎక్కువగా పండిస్తున్నారు. ఈ రైతులు చెరకు కంటే దీని ద్వారా ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నారు. ఈ చెట్ల ధర కూడా చాలా తక్కువ.

## బ్లాక్ మండే రక్త కన్నీరు..! కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు.. ట్రంప్ ఎఫెక్ట్‌తో కోలుకోలేని దెబ్బ



సోమవారం ప్రారంభం కాగానే.. దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో కూరుకుపోయాయి.. సెన్సెక్స్ 3900 పాయింట్లకు పైగా పడిపోయింది.. నిఫ్టీ 1140 పాయింట్లకు పైగా నష్టంలో పతనమైంది. స్టాక్ మార్కెట్లపై ట్రంప్ సుంకాల ఎఫెక్ట్ కనిపించింది.. మొత్తంగా భారత స్టాక్ మార్కెట్లు 5 శాతం నష్టపోయాయి.. బ్యాంకింగ్, ఐటీ, ఫార్మా సహా మౌలికరంగాల షేర్లు అన్ని పతనమయ్యాయి. రచ్చ.. కల్లోలం.. బ్లాక్ మండే.. పేర్లు ఏవైనా పెట్టుకోండి.. డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాంబ్‌కు- ప్రపంచమంతా బెంబేలెత్తిపోతోంది. రైతుల నుంచి స్టాక్‌మార్కెట్ల వరకు అంతా గోలగోల. ప్రపంచంపై ట్రంప్ వేసిన సుంకాల ఆటంబాంబ్ ఏ రేంజ్‌లో ఉందో నేడు కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లతో అర్ధమవుతోంది.. ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రపంచ స్టాక్‌మార్కెట్లతోపాటు.. భారత స్టాక్ మార్కెట్‌లలో కల్లోలం కనిపిస్తోంది. సోమవారం ప్రారంభం కాగానే.. దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో కూరుకుపోయాయి.. సెన్సెక్స్ 3900 పాయింట్లకు పైగా పడిపోయింది.. నిఫ్టీ 1140 పాయింట్లకు పైగా నష్టంలో పతనమైంది. స్టాక్ మార్కెట్లపై ట్రంప్ సుంకాల ఎఫెక్ట్ కనిపించింది.. మొత్తంగా భారత స్టాక్ మార్కెట్లు 5 శాతం నష్టపోయాయి.. బ్యాంకింగ్, ఐటీ, ఫార్మా సహా మౌలికరంగాల షేర్లు అన్ని పతనమయ్యాయి. ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రపంచ స్టాక్‌మార్కెట్లు విలవిల్లాడుతున్నాయి.. ఆసియా, ఆస్ట్రేలియా మార్కెట్లు తీవ్ర నష్టాల్లో కనిపిస్తున్నాయి. జపాన్ నిక్కీ 8 శాతం, కొరియా కోస్పి సూచీ 5 శాతం డౌన్ అయ్యాయి. ఆస్ట్రేలియా స్టాక్‌మార్కెట్ 6 శాతం పడిపోయింది. హాంకాంగ్ స్టాక్‌మార్కెట్లు 9 శాతం పతనం అయ్యాయి. అయితే- స్టాక్‌మార్కెట్ల ఈ మహా పతనాన్ని ట్రంప్ ఏమాత్రం లెక్కచేయడం లేదు. సుంకాలను మెడిసిన్ అంటూ ప్రెసిడెంట్ అభివర్ణించడం కలకలం రేపుతోంది.. స్టాక్‌మార్కెట్ల పతనంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తంచేస్తుండగా.. ట్రంప్ మాత్రం ఈ సుంకాలను- రోగానికి మందు అనే అర్థం వచ్చేలా అభివర్ణిస్తున్నారు. ఈ ప్రతీకార సుంకాల విషయంలో తమ ప్రభుత్వ నిర్ణయం సముచితమే అని ప్రజలు గ్రహిస్తారంటూ ఆయన తన సోషల్ మీడియా పోస్ట్‌లో వ్యాఖ్యానించారు. సుంకాలు చాలా మంచివని ట్రంప్ చెప్పుకున్నారు. ముఖ్యంగా చైనా, యూరోపియన్ యూనియన్‌తో తమకు వాణిజ్య లోటు భారీగా ఉందనీ, ఈ సమస్యకు ఇప్పటి సుంకాలు పరిష్కారం చూపుతాయని ట్రంప్ ఈ పోస్టులో వివరించారు. ట్రంప్ సుంకాల నిర్ణయాలతో అమెరికా స్టాక్‌మార్కెట్లు దారుణంగా నష్టపోయాయి. ఈ తెల్లవారుజామున మొదలైన ఆసియా, ఆస్ట్రేలియా మార్కెట్లు కూడా తీవ్రంగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జపాన్, చైనా, హాంకాంగ్, దక్షిణకొరియా ఇలా అన్నిచోట్లా ఇదే పరిస్థితి. మరి, మన స్టాక్‌మార్కెట్ల పరిస్థితి ఏంటి? భారీగా నష్టాలు మూటకట్టుకోవడానికి మన ఇన్వెస్టర్లు రెడీగా ఉండాలా? ట్రంప్ పేరుతో లాస్ ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండాలా? ట్రంప్ ఇస్తున్న షాక్స్ ఎలా ఉన్నాయో మరో గంటసేపట్లో తేలిపోతుంది.

## ట్రంప్ సుంకాలతో ప్రపంచ స్టాక్‌మార్కెట్లలో కల్లోలం సుంకాలు మెడిసిన్ లాంటివన్న ట్రంప్!




రచ్చ.. కల్లోలం.. బ్లాక్ మండే.. పేర్లు ఏవైనా పెట్టుకోండి.. డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాంబ్‌కు- ప్రపంచమంతా బెంబేలెత్తిపోతోంది. రైతుల నుంచి స్టాక్‌మార్కెట్ల వరకు అంతా గోలగోల. ప్రపంచంపై ట్రంప్ వేసిన సుంకాల ఆటంబాంబ్ ఏ రేంజ్‌లో ఉందో చూద్దాం.. సుంకాల వల్ల ఇప్పటికే నష్టాలు కనిపిస్తుంటే, ట్రంప్ మాత్రం లైట్ తీసుకుంటున్నారు. స్టాక్‌మార్కెట్ల పతనాన్ని ఆయన అస్సలు పట్టించుకోవడం లేదు. పైగా ఈ సుంకాలను- రోగానికి మందు అనే అర్థం వచ్చేలా అభివర్ణిస్తున్నారు. ప్రతీకార సుంకాల విషయంలో తమ ప్రభుత్వ నిర్ణయం సముచితమే అని ప్రజలు గ్రహిస్తారంటూ ఆయన తన సోషల్ మీడియా పోస్ట్‌లో వ్యాఖ్యానించారు. సుంకాలు చాలా మంచివని ట్రంప్ చెప్పుకున్నారు. ముఖ్యంగా చైనా, యూరోపియన్ యూనియన్‌తో తమకు వాణిజ్య లోటు భారీగా ఉందనీ, ఈ సమస్యకు ఇప్పటి సుంకాలు పరిష్కారం చూపుతాయని ట్రంప్ ఈ పోస్టులో వివరించారు. ట్రంప్ సుంకాల నిర్ణయాలతో అమెరికా స్టాక్‌మార్కెట్లు దారుణంగా నష్టపోయాయి. ఈ తెల్లవారుజామున మొదలైన ఆసియా, ఆస్ట్రేలియా మార్కెట్లు కూడా తీవ్రంగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జపాన్, చైనా, హాంకాంగ్, దక్షిణకొరియా ఇలా అన్నిచోట్లా ఇదే పరిస్థితి. మరి, మన స్టాక్‌మార్కెట్ల పరిస్థితి ఏంటి? భారీగా నష్టాలు మూటకట్టుకోవడానికి మన ఇన్వెస్టర్లు రెడీగా ఉండాలా? ట్రంప్ పేరుతో లాస్ ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండాలా? ట్రంప్ ఇస్తున్న షాక్స్ ఎలా ఉన్నాయో మరో గంటసేపట్లో తేలిపోతుంది. ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రపంచ స్టాక్‌మార్కెట్లలో కల్లోలం కనిపిస్తోంది. ఆసియా, ఆస్ట్రేలియా మార్కెట్లు తీవ్ర నష్టాల్లో కనిపిస్తున్నాయి. జపాన్ నిక్కీ 8 శాతం, కొరియా కోస్పి సూచీ 5 శాతం డౌన్ అయ్యాయి. అలాగే ఆస్ట్రేలియా స్టాక్‌మార్కెట్ 6 శాతం పడిపోయింది. హాంకాంగ్ స్టాక్‌మార్కెట్లు 9 శాతం పతనం అయ్యాయి. అయితే స్టాక్‌మార్కెట్ల ఈ మహా పతనాన్ని ట్రంప్ ఏమాత్రం లెక్కచేయడం లేదు. ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా రోడ్డెక్కారు..అమెరికన్లు. అధ్యక్షుడు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగిపోతోందంటూ లక్షల సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. డోనాల్డ్ ట్రంప్‌తో పాటు, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాను మరింత ముంచేస్తున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు యూఎస్ జనం. ట్రంప్ నిర్ణయం మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోంది. చైనా మార్కెట్ 10 శాతం తగ్గగా, హాంకాంగ్ మార్కెట్ 10 శాతానికి పైగా పడిపోయింది. అమెరికన్ స్టాక్ మార్కెట్ వాల్ స్ట్రీట్ పై నిఘా ఉంచే నిపుణుల అభిప్రాయం ప్రకారం, మార్కెట్ మరింత 15-20% క్షీణతను చూడవచ్చు. నిపుణుల ఈ అంచనా తర్వాత, ప్రజలలో ఉద్రిక్తత పెరిగింది. అమెరికా భారత ఉత్పత్తులపై 26%, ఇతర దేశాలపై 10% దిగుమతి సుంకాన్ని విధించింది. చైనా 34% సుంకం విధించడం ద్వారా ప్రతీకారం తీర్చుకోగా, కెనడా అమెరికన్ వాహనాలపై 25% సుంకం విధించింది. దీని కారణంగా ప్రజలలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దిగుమతి చేసుకున్న వస్తువులపై కొత్తగా 10% సుంకం విధించడం, డజన్ల కొద్దీ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడం పట్ల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఈ కారణంగానే మార్కెట్ నుండి భారీ మొత్తంలో డబ్బు ఉపసంహరించబడుతోంది. దీని కారణంగా భారీ క్షీణత కనిపిస్తోంది. ట్రంప్ సుంకాల నిర్ణయం ప్రపంచ మార్కెట్లలో ద్రవ్యోల్బణం భయాలను పెంచింది. దీని కారణంగా మాంద్యం ముప్పు తీవ్రమవుతున్నట్లు కనిపిస్తోంది. సుంకాలు దిగుమతి చేసుకున్న వస్తువుల ధరలు పెరగడానికి కారణమవుతాయని నిపుణులు భావిస్తున్నారు.

# రష్మిక.. కనీసం పెళ్లికి అయినా గంట టైమిస్తుందా?



‘పుష్ప 2 ది రూల్’ అద్భుత విజయాన్ని ఆస్వాధిస్తోంది రష్మిక మందన్న. ఈ సమయంలో తన వ్యక్తిగత కమిట్ మెంట్లను కూడా విడిచిపెట్టడం లేదు. తాజాగా తన బెస్ట్ ఫ్రెండ్ సంగీత్ కార్యక్రమానికి రష్మిక హాజరయ్యారు. సంగీత్ వేడుక కోసం గంటసేపు ప్రయాణించి కేవలం 15 నిమిషాలు మాత్రమే అక్కడ సమయం గడిపానని చెప్పారు. ప్రయాణ సమయాన్ని కూడా అక్కడ స్నేహితురాలి కోసం కేటాయించలేకపోయింది. వెంటనే తిరుగు ప్రయాణం అయ్యానని తెలిపింది. స్నేహితురాలి సంగీత్ కార్య క్రమం నుంచి ఫోటోలను కూడా రష్మిక షేర్ చేసారు. పొడవాటి కుర్తా, పైజామా, దుపట్టాతో ఆకర్షణీయమైన దుస్తుల్లో రష్మిక ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రస్తుతం ఈవెంట్ కి సంబంధించిన ఓ మూడు ఫోటోలు అంతర్జాలంలో షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. “వరుస కమిట్‌మెంట్ల కారణంగా ఈ వేడుకలో ఎక్కువ సమయం గడపలేకపోయానని రష్మిక వెల్లడించారు. నా బెస్టీ శ్రావ్యవర్మ సంగీత్ కోసం.. గంట పాటు అటూ ఇటూ ప్రయాణించాను. కేవలం 15 నిమిషాలు మాత్రమే వేడుకలో ఉ న్నాను. కానీ తనను కలిసినందుకు గర్వంగా ఉంది” అని రష్మిక సోషల్ మీడియాలో రాసారు. మై హీరోయిన్ మూమెంట్... సరైన సమయానికి అసైన్‌మెంట్ కోసం చేరుకునే మోడల్స్, నటీనటులు ఎల్లపుడూ ఆకర్షిస్తారు. అనుకున్నది సాధించడానికి నేను నా జీవి తంలో నిజంగా చాలా కష్టపడ్డాను. నేను-



కొంతవరకు-సాధించానని అనుకుంటున్నాను అని రష్మిక తెలిపింది. సరైన వ్యక్తు లతో కలిసి పని చేయడం కూడా ముఖ్యం. తెరవెనక పని చేసే సాంకేతిక నిపుణుల సాయంతోను ఇదంతా సాధ్యమైంది అని వెల్లడించింది.



# ఆదమరిచి కెమెరా ముందు ఉత్తమ నటి

జాతీయ ఉత్తమ నటిగా ఆమె సుప్రసిద్ధురాలు. కెరీర్‌లో ఎన్నో ఫైనెస్ట్ పెర్ఫామెన్సెస్‌తో ప్రజల హృదయాల్లో నిలిచారు. 53 వయసులోను బిజీ నటి. ఏజ్‌లెస్ బ్యూటీగా నేటితరంతో పోటీపడుతూ దూసుకెళుతోంది. సోషల్ మీడియాల్లోను ఎ్గో టో ష ా ట్ల తో ఆ క ట్ట క ు ం టో ం ది. తాజాగా ఈ సీనియర్ నటి ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. అయితే కెమెరా ముందు మైమరిచి రెచ్చిపోయింది. చెప్పులు గిరాటేసి.. సోఫాలో ఆదమరిచి కెమెరాకు ఫోజులిచ్చింది. బ్లాక్ ఫ్రాక్ ధరించి కెమెరా ముందు రెచ్చిపోయిన ఈ బ్యూటీ ఎవరో పరిచయం అవసరం లేదు. నటి టబు రకరకాల భంగిమలతో ఫోజులివ్వగా, కెమెరా ఫ్లాష్‌లు మెరిసాయి. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. 53ఏళ్ల వెటరన్ నటి టబు తన కెరీర్ ఆద్యంతం ప్రయోగాత్మక పాత్రల్లో నటించి

మెప్పించారు. ఇటీవల %-%క్రూ%-% చిత్రంలో ఎయిర్ హొస్టెస్ గా గ్లామరస్ పాత్రలో ఆకట్టుకున్న టబు, ఆంగ్ల వెబ్ సిరీస్ %-%డూన్: ప్రొఫెసీ%-%లో అద్భుత నటనతో అలరించారని ప్రశంసలు అందుకుంటున్నారు. నటిగా సుదీర్ఘమైన అనుభవాన్ని ఉపయోగించి %-%డూన్%-% చిత్రంలో నన్ పాత్రలో నటించిందని ప్రశంసలు కురుస్తున్నాయి. పరిపూర్ణమైన నటప్రతిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుందని తిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుంఅమెరికా ప్రజలు, ఎన్నారైలు ప్రశంసిస్తున్నారు. డూన్‌లో కీలక పాత్రధారి ఎమిలీ వాట్సన్ టబును ప్రశంసిస్తూ.. %-%నిజమైన నిధి%-% అని వ్యాఖ్యానించారు. %--%టబుతో కలిసి పనిచేయడం చాలా అందమైన అనుభవం. ఆమె నిజమైన నిధి.. చాలా అందమైన ఉదారమైన వ్యక్తి.. అద్భుతమైన నటి.. మేం కలిసి కొంత నాణ్యమైన సమయాన్ని గడిపాము%--% అని ఎమిలీ హిందూస్తాన్ టైమ్స్‌తో అన్నారు. తాము కలిసి విందు వినోదాల్లో మునిగి తేలామని కూడా తెలిపారు.

# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్



గంగోత్రి, బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప ‘మసూద’ సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత ‘బలగం’ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ ‘ఉస్తాద్’ సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది. కావ్య కళ్యాణ్ రామ్ లాంటి హీరోయిన్స్ కి సరైన అవకాశాలు ఇస్తే స్టార్ హీరోయిన్ గా సత్తా చాటే అందం ఆమెకు ఉందని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ స్థాయిలో గ్లామర్ ఫోటోలను చూసిన తర్వాత ఎవరైన సరే కావ్యకి పిలిచి మరి అవకాశాలు ఇస్తారనే కామెంట్స్ చేస్తున్నారు.

# రకుల్ బంగారు ధగధగలు

సౌత్ ని విడిచిపెట్టి బాలీవుడ్‌కి వెళ్లిపోయింది రకుల్ ప్రీత్ సింగ్. అక్కడ బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రకుల్ కెరీర్ మరింత స్లో అయింది. ప్రస్తుతం దే దే ప్యార్ దే సీక్వెల్, భారతీయుడు 3 సినిమాలు మినహా కొత్త సినిమాకి సంతకం చేసిందే లేదు. అయితే సోషల్ మీడియాల వేదికగా రకుల్ తన అభిమానులకు టచ్ లో ఉంది. నిరంతరం ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ని యంగేజ్ చేస్తోంది. తాజాగా - ది పీకాక్ - మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్‌తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈ ఫోటోషూట్ లో రకుల్ బంగారు ధగధగలతో తళతళలాడింది. ఎంపిక చేసుకున్న పరికిణీ... వీ షేప్ బ్లౌజ్ కటింగ్ తనలోని ఆకర్షణను మరింత పెంచింది. ముఖ్యంగా గోల్డ్ ఛమ్కీలతో డిజైనర్ లుక్ ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న ప్రత్యేక డిజైనర్ లుక్ కి తగ్గట్టే మెడలో భారీతనం నిండిన ఆభరణాన్ని ధరించింది.



ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ది పీకాక్ తో చిట్ చాట్ లో రకుల్ కొన్ని ఆసక్తికర విషయాలను తెలిపింది. తాను చిన్నప్పటి నుంచి బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగానని.. షారూఖ్ నటించిన డిడిఎల్‌జే .. కుచ్ కుచ్ హెూతా హై వంటి రొమాంటిక్ లవ్ స్టోరి సినిమాలను చూస్తానని తెలిపింది. బాలీవుడ్ లో రొమాన్స్ జానర్ కి పిచ్చి అభిమానిని అని కూడారకుల్ వెల్లడించింది. సినిమా అభిమానిగా అన్ని జానర్ల సినిమాలను చూస్తానని తెలిపింది. అలాగే మ్యూజిక్ క్యాసెట్లు కొనడాన్ని కూడా ఇష్టపడతానని వెల్లడించింది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332